# విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 16 నవంబరు 2025 8 పేజీలు


### కళారంగానికి వెంకటేశ్వర్లు సేవలు
# నిరుపమానం
### శ్రద్ధాంజలి ఘటించిన అక్కినేని వనజ, దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ : ప్రజాకళలకు, కళారంగానికి వెంకటేశ్వర్లు సేవలు నిరుపమానమైనవని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ అన్నారు. శనివారం పెద్ద వెంకటేశ్వర్లు సంస్మరణ కార్యక్రమం నగరంలోని మారుతినగర్ ఆయన నివాసంలో జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన అక్కినేని వనజ, దోనేపూడి శంకర్ వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు. తుది శ్వాస వరకు గాయకుడిగాను, జిల్లా కమ్యూనిస్టు కార్యాలయ కార్యదర్శిగా పనిచేశారని క్రమశిక్షణ కలిగిన పెద్ద వెంకటేశ్వర్లు మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి కుటుంబానికి తీరని లోటన్నారు. వెంకటేశ్వర్లు ,భౌతికంగా లేకపోవడం దురదృష్టకరమని ఆయనలోని మంచి గుణాలను క్రమశిక్షణను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్క కళాకారుడు పనిచేయాలని పలువురు వక్తలు కోరారు. ఈ కార్యక్రమంలో -మిగతా 2 లో ...

### కమ్యూనిస్టుపార్టీ బలోపేతానికి
# కార్యోన్ముఖులుకండి
### సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోటమాల్యాద్రి

విశాలాంధ్ర, తెనాలి : ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులు కావాలని సీపీఐ గుంటూరు జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి పిలుపునిచ్చారు. తెనాలి గాంధీనగర్ సీపీఐ కార్యాలయంలో శనివారం జరిగిన విస్తృత సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందారుపు యశ్వంత్ అధ్యక్షత వహించారు. మాల్యాద్రి ప్రత్యామ్నాయంగా మెలగాలన్నారు. డిసెంబర్ 26వ తేదీన భారత కమ్యూనిస్టు పార్టీ శతవార్షికోత్సవాల ముగింపు సభకు వేలాదిమంది పాల్గొనాలన్నారు. పార్టీ సభ్యత్వాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ నెల 17వ తేదీ జనరల్ బాడీ సమావేశంలో జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ పాల్గొంటారని -మిగతా 2 లో ...

### వాహనదారులకు ఇబ్బంది లేకుండా
# ఆర్వోబీ నిర్మాణాలు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రజలకు, వాహనదారులకు శంకర్ విలాస్ ఆర్‌ఓబి వద్ద నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రయాణించటానికి ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టర్ తమీమ్ అన్సారియా, కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి ఆర్‌ఓబి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచనలు అందిస్తూ సర్వీస్ రోడ్లలో వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా గుత్తేదారులు నిర్మాణ పనులు నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. నిర్మాణ పనుల సామాగ్రిని, పిల్లర్స్ త్రవ్వకాలలో వచ్చిన మట్టిని నిర్దేశిత ప్రాంతాల్లోనే నిల్వ చేసుకోవాలని సూచించారు. తాత్కాలిక మురుగు కాలవ నీరు రహదారిపై ప్రవహించకుండా -మిగతా 2 లో ...

### ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో
# కలెక్టర్ బాలాజీ తనిఖీ

విశాలాంధ్ర, ఉయ్యూరు : కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శనివారం సాయంత్రం మండలంలోని చిన్నోగిరాల కాటూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటివరకు సేకరించిన ధాన్యం గురించి తేమ శాతం పరిశీలన గురించి బ్యాగులు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామ రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సురేష్ కుమార్ ఎంపీడీవో శేషగిరిరావు పలువురు వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి

విశాలాంధ్ర- నరసరావుపేట: పల్నాడు జిల్లాలో వచ్చే మార్చి నాటికి అన్ని శాఖల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలు పూర్తిగా తగ్గించాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అన్నారు. శనివారం ఉదయం ఎస్సార్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో రహదారి భద్రత కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రహదారులు భవనాల శాఖ అధికారి గీతా రాణి మొట్ట మొదట పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు తీసుకో వలసిన అంశాలను గురించి వివరించారు. తదనంతరం పల్నాడు జిల్లా ఎస్పి రోడ్డు ప్రమాదాల డేటాను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ లో చూపించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకో వాలని కోరారు. అనంతరం -మిగతా 2 లో ...

# విదేశీయుల వీసాపై ప్రత్యేక నిఘా : సీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ రాజశేఖరబాబు అధ్యక్షతన ఐవీఎఫ్ఆర్‌టీ విభాగం, పోలీస్ అధికారులతో ఇమిగ్రేషన్ వీసా విదేశీయుల ఫార్నర్స్ రిజిస్ట్రేషన్ అండ్ ట్రాకింగ్ పై సమీక్షా సమావేశం జరిగింది. విదేశీయుల భద్రత దృష్ట్యా వారి గోప్యతకు భంగం కలగకుండా పటిష్టమైన నిఘా ఉంచాలని అధికారులతో ఆయన సూచించారు. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం దీనిపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. జిల్లా పర్యటనకు వచ్చే విదేశీయులు ఏ హోటల్స్‌లో ఉంటున్నారు అనే విషయాలు ఆయా హోటల్స్ వారు తప్పనిసరిగా సంబంధిత పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని అన్నారు. చదువు కోసం విద్యార్థులు కూడా సంబంధిత విద్యా సంస్థల వారు కూడా పోర్టల్‌లో వివరాలను నమోదు చేయాలని చెప్పారు. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉండే విదేశీయుల గోప్యతకు భంగం కలగకుండా భద్రతను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఎస్.హెచ్.ఓలను స్పష్టమైన ఆదేశాలను జారీ చేయడం జరిగిందన్నారు.అదేవిధంగా కొత్తగా వచ్చిన ఇమిగ్రేషన్ అండ్ ఫార్నర్స్ యాక్ట్ -2025 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ కేజీవి.సరిత, రూరల్ డీసీపీ బి.లక్ష్మీనారాయణ, ఏసీపీలు దుర్గారావు, ప్రవంతిరాయ్, వెంకటేశ్వరరావు, సీఐలు, ఐవిఎఫ్ఆర్‌టీ సిబ్బంది పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# కళారంగానికి వెంకటేశ్వర్లు సేవలు నిరూపమానం

నగర పార్టీ కార్యదర్శివర్గ కొట్టు రమణారావు, అసిరి నాయుడు, ప్రజానాట్య ప్రజానాట్యమండలి నాయకులు గొల్లపూడి జానీ, జిల్లా కార్యదర్శి శర్మ , దక్షిణ మధ్య రైల్వే ప్రజానాట్యమండలి కార్యదర్శి రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి

# కార్యోన్ముఖులుకండి

తెలిపారు. 18వ తేదీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళన పోరాటంలో పాల్గొనాలన్నారు. నవంబర్ 28, 29 తేదీల్లో గుంటూరు సీపీఐ కార్యాలయంలో జరిగే వర్క్‌షాపులో పాల్గొనాలన్నారు. నవంబరు 20వ తేదీ నుండి డిసెంబరు 10వ తేదీ వరకు జరుగు పార్టీ నిధి సేకరణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. జనసేవాదళ శిక్షణ శిబిరంలో పాల్గొనాలన్నారు. డిసెంబర్ 1వ తేదీన జరుగు అమరజీవి జి.వి.కృష్ణారావు 9వ వర్ధంతి సభను జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో తెనాలి నియోజకవర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, పరుచూరి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయ నాయకులు కనపర్తి బెనహర్, పాశం వెంకటేష్, వంకమామిడి సుధాకర్, జిల్లా ఎ.ఐ.ఎస్.ఎఫ్ సహాయ కార్యదర్శి అమరనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు ఇబ్బంది లేకుండా

# ఆర్వోబీ నిర్మాణాలు

సమీప కాలవలోకి మరలించేలా నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్అండ్‌బి ఎస్ఈ శ్రీనివాస మూర్తి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాలు అరికట్టాలి

జాతీయ భద్రత రహదారి ఉత్సవాలపై గోడపత్రికల ను జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా, జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆవిష్కరించారు. ఎన్జీవో తరపున పల్నాడు జిల్లా రహదారి భద్రత కమిటీ సభ్యులు ఆర్ కనకదుర్గ పద్మజ రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు డ్రైవింగ్ శిక్షణ అవస రమని ముఖ్యంగా జిల్లా లో నిరుద్యోగ యువతకు డ్రైవింగ్ శిక్షణ ఇచ్చి రోడ్డు ప్రమాదాల రహిత డ్రైవర్ల ను తయారు చేయాలని కోరారు. అనంతరం పల్నాడు జిల్లాలో రోడ్డు సేఫ్టీ ఎన్జీవో సారథ్యంలో నిర్వహిస్తున్న ట్రాన్స్ పోర్ట్ వాహనాల డ్రైవింగ్ శిక్షణ తీసుకునే వారికి ఖాకీ డ్రెస్సు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా చేతుల మీదుగా అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆర్డీఓ మధులత, ఆర్టీసీ ఆర్.ఎం రజిత కుమారి,ఎక్సైజ్ శాఖ అధికారి,ఆర్టీవో, డీ.ఎం.హెచ్.వో డాక్టర్ రవి, నరసరావుపేట మున్సిపల్ శాఖ అధికారి జస్వంత్ రావు,స్టేట్ హైవే అధికా రులు, స్టేట్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# దాతృత్వం చాటిన వీపీ సిద్ధార్థ విద్యార్థులు

విశాలాంధ్ర- విజయవాడ: స్థానిక వీరమాచనేని పద్దయ్య సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులంతా నిత్యావసర వస్తువులు అనాథాశ్రమానికి వితరణగా అందచేశారు. విద్యార్థులు స్వయంగా సేకరించిన నిత్యావసర సరుకులను సీనియర్ సిటిజన్ ఫోరం, కానూరుకు అందచేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య మాట్లాడుతూ విద్యార్థులను ప్రశంసిస్తూ మీ చిన్న చేతులలో పెద్ద మనసు దాగి ఉందని, పండుగను వినోదంతో మాత్రమే కాక, సేవతో, వితరణతో జరుపుకోవాలన్న మాటకు మీరు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. సమాజం పట్ల మీరు చూపిన బాధ్యతా భావం, పరస్పర ప్రేమ, కరుణ, దాతృత్వం మీలోని మంచితనానికి నిదర్శనం, ఇలాంటిసేవా భావంతో ముందుకు సాగితే భవిష్యత్తులో మీరంతా సమాజానికి వెలుగునిచ్చే పౌరులుగా నిలువగలరు' అని కొనియాడారు.

# ఆరోగ్య ఆంధ్ర సాకారానికి పరిశుభ్రత కీలకం

విశాలాంధ్ర-విజయవాడ: ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు సామాజిక పరిశుభ్రతపై దృష్టి సారించి, సమష్టి భాగస్వామ్యంతో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ శనివారం విజయవాడ రూరల్ గూడవల్లిలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తే సమాజం అంతా పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. అనంతరం అంగన్వాడి, వైద్య ఆరోగ్యం, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి, డిఎంహెచ్ఓ డాక్టర్ ఎం.సుహాసిని, పంచాయతీరాజ్, వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో సమర్థవంతమైన వైద్య సేవలు

## ఆధునిక వైద్యంతో మూర్ఛ వ్యాధికి చెక్... డాక్టర్ ఐ బాబీ శ్యాంకుమార్

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలోని కొత్త ప్రభుత్వ ఆసుపత్రిలో న్యూరో సర్జరీ విభాగం ప్రజలకు సమర్థవంతంగా వైద్య సేవలు అందిస్తోంది. న్యూరాలజీ విభాగాధిపతి,డా ఐ బాబీ శ్యాం కుమార్ ఆధ్వర్యంలో న్యూరో సర్జరీ విభాగం ఓ పి సేవలు, ఇన్ పేషంట్ సేవలు, క్లిష్టమైన ఆపరేషన్లను అంకితభావంతో, నైపుణ్యంతో సమర్థవంతంగా సేవలు అందించడం విజయవాడ పరిసర ప్రాంత ప్రజలకు శుభపరిణామం. ఈ నెల 17వ తేదీ ఎపిలెప్సిడే సందర్భంగా మూర్ఛ వ్యాధికి సంబంధించిన అంశాలను శనివారం డాక్టర్ శ్యాంకుమార్ వివరిస్తూ మందులతో మూర్ఛ వ్యాధిని నియంత్రించలేనప్పుడు మెదడులో కణుతుల వలన రక్త నాళాలు పొంగి, అన్యూరిజమ్స్ ఏర్పడి వాటి కారణంగా మూర్ఛ వ్యాధి వస్తోందన్నారు. ఈ వ్యాధికి కారణమైన మెదడులో కణుతులను, చీముగడ్డల ను ఓపెన్ సర్జరీతో తొలగించవచ్చని తెలిపారు. అన్యూరిజమ్స్‌ను 'క్లిప్పింగ్ ఆపరేషన్ ద్వారా వ్యాధిని నయం చేయగలమని అన్నారు. మందులతో నియంత్రణలోకి రానప్పుడు, కణుతులు, ఇన్ఫెక్షన్లు, మూర్ఛ కు కారణమయ్యే సందర్భాల్లో డీప్ బ్రెయిన్ స్టిమ్యులేషన్ ద్వారా మూర్ఛ వ్యాధిని నియంత్రించవచ్చని తెలిపారు. విధానంలో పుర్రెకు చిన్న రంధ్రం చేసి, దాని ద్వారా మెదడులో ఒక ఇంప్లాంట్ ని అమర్చుతామని వివరించారు. మరో ఇంప్లాంట్ ని ఛాతీ భాగంలో చర్మం కింద ఈ రెండో ఇంప్లాంట్ ను పేస్ మేకర్ తో పోల్చవచ్చువచ్చన్నారు. ఈ రెండో ఇంప్లాంట్ ద్వారా మెదడులో అమర్చిన ఇంప్లాంట్‌ను నియంత్రించగలం. తద్వారా మూర్ఛను గుర్తించి ముందుగానే ఆపగలుగుతామని ఆయన తెలిపారు.

# సైబర్ఎడ్జ్ ను ప్రారంభించిన టాటా ఏఐజీ

విశాలాంధ్ర-అమరావతి : భారతదేశంలోని ప్రముఖ సాధారణ బీమా సంస్థలలో ఒకటైన టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్, కంపెనీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలోని సంస్థలు, స్టార్టప్‌లు, ఎమ్ ఎస్ఎమ్ఇలను పెరుగుతున్న సైబర్ దాడులు, డేటా ఉల్లంఘనల ముప్పు నుంచి రక్షించడానికి రూపొందించిన సమగ్ర సైబర్ బీమా పరిష్కారమైన సైబర్ ఎడ్జ్‌ను ప్రారంభించినట్లు నేడు ప్రకటించింది. రాబోయే మూడు సంవత్సరాలలో సైబర్ బీమా పోర్ట్‌ఫోలియో తమ మొత్తం ఫైనాన్షియల్ ప్రీమియంలో దాదాపు 25శాతం వాటాను అందిస్తుందని టాటా ఏఐజీ ఆశిస్తోంది. అదే సమయంలో ఈ ప్రాంతంలో 2 రెట్ల వ్యాపార వృద్ధిని సాధించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్, వైజాగ్, విజయవాడలోని ఐటీ పారిశ్రామిక క్లస్టర్లలో పెరుగుతున్న సైబర్ సంసిద్ధత ఈ ధోరణికి మరింత మద్దతు ఇస్తోంది.పరిశ్రమ నివేదికలు గణాంకాల ప్రకారం, సైబర్ నేరాలలో ఆంధ్రప్రదేశ్. తెలంగాణ కలిపి భారతదేశంలో రెండవ స్థానంలో ఉన్నాయి. గత 2024లో రెండు రాష్ట్రాలు 6.2 మిలియన్లకు పైగా మాల్వేర్ గుర్తింపులు, 17,500 రాన్సమ్‌వేర్ సంఘటనలను చవి చూశాయి, డేటా ఉల్లంఘన సగటు ఖర్చు రూ. 19.5 కోట్లకు చేరుకుంది.

## చీఫ్ జస్టిస్ గవాయ్‌ను కలిసిన బిబిఏ అధ్యక్షుడు ఏకే భాషా



విశాలాంధ్ర-విజయవాడ: భారత రాజ్యాంగం రూపొందించి 75 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఏపీ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కే చిదంబరం ఏర్పాటుచేసిన రాజ్యాంగ స్థితిగతులపై ఉపన్యాసించుటకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి శనివారం విజయవాడకు విచ్చేశారు. ఈ సందర్భంగా ది బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎ కె బాషా, ఉపాధ్యక్షుడు పిల్లా శ్రీనివాసరావు, కోశాధికారి ముద్దాడ సత్యనారాయణ , కార్యవర్గ సభ్యులు రాజ్యలక్ష్మి , మాజీ అధ్యక్షులు ప్రముఖ న్యాయవాది మట్ట జయకర్, సీనియర్ న్యాయవాది జాన్ విక్టరీలు గవాయ్‌ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

# స్వయం సహాయక బృందాల మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలోని సర్కిల్-3 పరిధిలో పటమట హైస్కూల్ రోడ్‌లోని కనకమేడల రవీంద్ర కుమార్ కళ్యాణ మండపంలో నగరపాలక సంస్థ అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ శాఖ ఆధ్వర్యంలో సఖి సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ మెప్మా ఆధ్వర్యంలో ప్రభుత్వం స్వయం సహాయక బృందాలలో 35 సంవత్సరాలు దాటిన మహిళల కోసం సమగ్ర హెల్త్ క్యాంపులను నిర్వహిస్తూ, అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌హెచ్‌జీ సభ్యులు ఈ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. ఈనెల 15 నుండి 20 వరకు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ హెల్త్ క్యాంపులు కొనసాగును న్యాయని, ప్రభుత్వం మహిళల కోసం ప్రత్యేకంగా థైరాయిడ్, హిమోగ్లోబిన్, మూడు రకాల క్యాన్సర్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్థానిక కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, సీఎంవో సురేంద్ర, సీడీవోలు ఉమామహేశ్వరి, జగదీశ్వరి, టీఈ సుజాత, 11వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు రాజేష్, సీవోలు, ఆర్పీలు పాల్గొన్నారు.

# కామర్స్‌లో ప్రతిభను చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-విజయవాడ: పదోవ తరగతి విద్యార్థులకు ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ చాప్టర్ ఆధ్వర్యంలో శనివారం ఎం.బి విజ్ఞాన కేంద్రం హాల్‌లో కామర్స్ పై టాలెంట్ టెస్టును ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని 143 ప్రముఖ స్కూల్స్ నుండి 870పైగా విద్యార్థులు ఈ టాలెంట్ టెస్ట్ లో పాల్గొని కామర్స్ లో తమకు ఉన్న పట్టును, ప్రతిభ చాటారు. విజేతలకు ప్రథమ నగదు బహుమతి రూ.1000 ద్వితీయ బహుమతి రూ.500 ప్రకటించారు. ఈ టెస్టులో పాల్గొన్న విద్యా ర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్, మెరిట్ సర్టిఫికెట్స్ అందజేశారు. విజయవాడ చాప్టర్ సెక్రెటరీ సుం కర నాగపూర్ణిమకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్య అతిథిగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ పి. వినయరంజన్, గౌరవ అతిథు లుగా ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా మాజీ సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ , మోడరన్ అకాడమీ చైర్మన్ సుంకర పాపారావు, సథరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ మెంబర్ కే పండు రంగారావు, విజయవాడ చాప్టర్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ చైర్మన్ పి సీత రామస్వామి హాజరయ్యారు.

## స్వచ్ఛతా ప్రదర్శన

విశాలాంధ్ర, విస్సన్నపేట : విస్సన్నపేటలో అధికారులు స్వచ్ఛతా హీసేవ కార్యక్రమంలో భాగంగా శనివారం ప్రదర్శన నిర్వ హించారు.

**డాక్కుమెంట్లు పోయినవి**

యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, భవానిపురం కాపురస్థులు డోర్ నెం.76-1-3/450, హౌస్ నెం.450, ఫ్లాట్ నెం.14, శ్రీ యెండూరి సుబ్బారావు, తండ్రి: వై.జి.కె. ప్రసాద్ గారికి సంబంధించిన సేల్ డీడ్ నెం.5897/2007 తేది:9-2-2022, SBI, గొల్లపూడి నుండి భవానిపురం కు పోస్టు ద్వారా పంపిన దస్తావేజులు పోయినవి. కావున సదరు దస్తావేజులు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది వారికి తెలియజేయు ప్రార్థన.

ఆథరైజ్డ్ ఆఫీసర్
భారతీయ స్టేట్ బ్యాంక్, హెచ్ఎల్సి-2,
యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వరనగర్,
విజయవాడ-520008

**ప్రకటన**

మహారాజశ్రీ మోటార్ వాహన ప్రమాద పరిహార ట్రిబ్యునల్ వారి న్యాయస్థానం- ఖమ్మం

(Special Judge For SC/ ST (POA) Act Cases) Cum III Additional District Judga at Khammam

ఏం.వి.ఓ.పి.నెం. 319/2024

పిటీషన్ :
షేక్ చాన్ బాషా ... క్లెయిమ్ పిటీషనర్
వర్సెస్
అంతోజు విజయ్‌కుమార్ & ఇతరులు
... ప్రతివాదులు

టు
ఎం.సాయి రత్నకుమార్, తండ్రి శ్రీనివాసరావు, వయసు : మేజర్
Occu : Owner of Maruti Suzuki SX4 VXI Car, Bearing No : AP 05 BX 3155,
R/o H.No. 21-17-1, గొల్లపూడి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్
(Respondent No.2)

మీపై క్లెయిమ్ పిటీషనర్ షేక్ చాన్ బాషా, గౌరవ న్యాయస్థానంలో మోటారు వాహన ప్రమాద పరిహార పిటీషనర్ (Motor Vehicle Original Petition M.V.O.P) దాఖలు చేసియున్నారు.

మీకు పంపిన కోర్టు నోటీసులను మీరు ఇచ్ఛాపూర్వకంగా స్వీకరించకపోవడంతో గౌరవ న్యాయస్థానం ఆదేశాల ప్రకారం CPC ఆర్డర్ V రూల్ 20 ప్రకారం ఈ పత్రిక ద్వారా ప్రత్యామ్నాయ నోటీసు (Substituted Service) ఇవ్వబడుచున్నది. అందుచేత మీరు ది. **04-12-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు** గౌరవ న్యాయస్థానంలో స్వయంగా లేదా మీ న్యాయవాది ద్వారా హాజరు కావలసిందిగా ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది. మీరు హాజరు కాకపోతే ఈ పిటీషన్ మీ గైర్హాజరీలో (Ex-party) విచారించబడి తీర్పు ఇవ్వబడును.
(కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వి.ఎస్.చంద్రశేఖర్, న్యాయవాది
ఎ.కె.నగర్, రోడ్డు నెం.6 ఖమ్మం- 507 002.
సెల్ : 6305503370
ఖమ్మం, తేది : 15-11-2025

## అనుమతి లేనిదే భవనాలు చేపట్టరాదు

**చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్**

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్** : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేనిదే భవన నిర్మాణాలు చేపట్టరాదని నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని ఉన్న అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకుంటున్న ప్రక్రియలో భాగంగా గవర్నర్‌పేటలో గుర్తించిన అనధికార నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంలో చీఫ్ సిటీ ప్లానర్ మాట్లాడుతూ విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏవైనా అనధికార నిర్మాణాలు లేదా భవన మార్పులు అనుమతులు లేకుండా చేపడితే వాటిపై తక్షణ చర్యలు తీసుకోబడతాయని వీఎంసీ టౌన్ ప్లానింగ్ బృందం నిరంతర పరిశీలన చేపట్టి అనధికార నిర్మాణాలను గుర్తించి తొలగించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. నగర ప్రజలు భవన నిర్మాణాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకుని నిర్మాణాలు చేపట్టాలని, లేనిపక్షంలో విధినిర్వహణ చర్యలు తప్పవని హెచ్చరించారు.

### ఎస్ఐ విశ్వనాథ్ బదిలీ

**విశాలాంధ్ర, కూచిపూడి** : గుడివాడ సబ్ డివిజన్లోనిపామర్రుసర్కిల్ కూచిపూడి పోలీస్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కేవన్ విశ్వనాథ్ ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆయన ఈ ఏడాదిమార్చి19నకూచిపూడి పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టి కేవలం 6 నెలల లోపు గానే విధులు నిర్వహించారు. పశ్చిమగోదావరి జిల్లాకి బదిలి అయిన విశ్వనాథ్ గురువారం రాత్రి రిలీవ్ అవ్వగా పామర్రు ఎస్సైరాజేంద్రప్రసాద్ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకున్నారు. కాగా అత్యంత గోప్యంగా జరిగిన ఎస్సై ఆకస్మిక బదిలీకి కారణాలు తెలియరాలేదు.

### దేవాలయ సలహా మండల చైర్మన్ హనుమంతరావు మృతి

**విశాలాంధ్ర, కూచిపూడి** : మొవ్వ మండలం కూచిపూడి అగ్రహారం శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవస్థానం సలహా మండల కమిటీ చైర్మన్, క్రమశిక్షణా మండలిసభ్యులు విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు హనుమంతరావు(64) శనివారం తెల్లవారుజామున హైదరాబాదులోని ఆసుపత్రిలో మృతి చెందారు. ఆయన మృతిచెందారన్న సమాచారంతో బంధువర్గం, సన్నిహితులు తీవ్ర దిగ్భ్రాంతిలోనైనారు. కూచిపూడి అగ్రహారం లో జన్మించిన ఆయన ఉద్యోగరీత్యా విజయవాడలో స్థిరపడ్డారు. 2022 వ సంవత్సరం జూన్ 27వతారీఖునదేవాదాయ ధర్మాదాయ శాఖ నియమించిన నూతన పాలకమండలికమిటీ ద్వారా ఆయన దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించారు. దేవాలయ ప్రాంగణంలో కళ్యాణమండపం భవన నిర్మాణానికి కృషి తెలిపారు. వై హెచ్ ఆర్ గా విజయవాడలో సుపరిచితులైనఆయన కెమిస్ట్రీ అధ్యాపకులుగా విద్యారంగంలో ఎనలేని కృషి సలిపి ఎంతో మంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దారు. ఆదివారం విజయవాడలోజరిగే అంత్యక్రియలకు కూచిపూడి గ్రామం నుంచి సన్నిహితులు బంధువులు తరలి వెళ్ళనున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఆయన మృతికి రామలింగేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి కమిటీ నివాళులర్పించి సంతాపం ప్రకటించారు.

### అక్రమంగా ఇసుక లారీలు పట్టివేత

**విశాలాంధ్ర-కంచికచర్ల:** వేములపల్లి ఇసుక ర్యాంపు నుండి అక్రమంగా తరలిస్తున్న నాలుగు ఇసుక లారీలను అదుపు లోకి తీసుకొని వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు తరలించి దర్యాప్తు చేస్తున్న కంచికచర్ల ఎస్ఐ విశ్వనాథ్. ఎస్సై తెలిపిన సమాచారం ప్రకారం శనివారం తెల్లవారు జామున వేములపల్లి రీచ్ నుంచి అక్రమంగా ఎటువంటి బిల్లులు లేకుండా ఇసుక తీసుకోని వస్తున్న తెలంగాణ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న 4 లారీలను మరియు వాటికీ పైలట్ గా వ్యవహరిస్తున్న మహీంద్రా థార్ మరియు టాటా క్రాంప్ వాహనాలు సీజ్ చేసి లారీల ఓనర్ ఖమ్మంకు చెందిన చల్లమల వెంకటేశ్వర రావు, అతనికి సహకరించిన 7 గురు వ్యక్తులను కంచికచర్ల పోలీస్ వారు అదుపులోనికి తీసుకోని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసారు.

### సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**విశాలాంధ్ర-తిరువూరు:** ముష్టికుంట్ల గ్రామంలో హై స్కూల్లో సైబర్ నేరాల పట్ల పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కేవిజీవి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.విద్యార్థులకు సైబర్ మోసాలు,ఆన్‌లైన్ భద్రత తెలియని ఫోన్ కాల్స్,డిజిటల్ అరెస్ట్ మోసాలు,తప్పు %యాప్% ల గురించి జాగ్రత్తలు.సైబర్ ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్,%పోక్సో% చట్టం పై అవగాహన ట్రాఫిక్ భద్రత అవగాహన గుడ్ టచ్%-%బ్యాడ్ టచ్ మంచి ప్రవర్తన పై జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, మహిళా పోలీస్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తిగత శుభ్రత ఆరోగ్యానికి, సమాజాభివృద్ధికి దోహదం

**విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ :** వ్యక్తిగత శుభ్రత మన ఆరోగ్యానికి సామాజిక శుభ్రత, మన సమాజ అభివృద్ధికి దోహదం చేస్తుందని నగరపాలక సంస్థ ఇన్‌చార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. స్థానిక వాంబేకాలనీలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత ప్రతి ఒక్కరూ పాటించాలని, చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, ముఖ్యంగా ఆహారం సేవించే ముందు, మలమూత్రానికి వెళ్లిన తర్వాత సబ్బుతో చేతి అన్ని వేళ్ళు, చేతిలో ఉన్న గీతలతో సహా హానికరమైన క్రిములు తొలగించేందుకు కడగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులకు, మహిళలకు చేతులు కడిగే విధానాన్ని డాక్టర్లచేత ప్రత్యేకంగా చూపించడమే కాకుండా పిల్లల చేత చేయించారు. పర్యావరణ పరిరక్షణకు మొక్కలను నాటి, వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతకు ప్రజలకు చాటి చెప్పేలా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కంచి దుర్గ, జోనల్ కమిషనర్ కె.ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ కె.అర్జునరావు పాల్గొన్నారు.

## విద్యార్థులు పఠనంపై ఆసక్తి పెంచుకోవాలి : సీఐ

**విశాలాంధ్ర-గన్నవరం** : విద్యార్థులు పఠణ ఆసక్తి పెంపొందించుకోవాలి గన్నవరం సీఐ బీవీ శివప్రసాద్ విద్యార్థులకుసూచించారు గన్నవరం ప్రథమశ్రేణి శాఖా గ్రంథాలయం నందు 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గన్నవరం సి ఐ బి వి శివప్రసాద్ ముఖ్యఅతిగా పాల్గొని పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. జరిగిన సభకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ వైస్ ప్రెసిడెంట్ గన్నే వెంకట రావు అధ్యక్ష వహించారు. ఈ పోటీలు బాయ్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు జి వి రవిబాబు పర్యేక్షించారు. ఈ రోజు జరిగిన కార్యక్రమాల్లో గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పడమట శోభా రాణి, కె ధర్మారావు, గ్రంథాలయాదికారి కె నాగరాజు, సిబ్బంది పీడీ దుర్గాలక్ష్మి, విద్యార్థులు,పాఠకులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కుల పంపిణీ

**విశాలాంధ్ర-జగ్గయ్యపేట :** అనారోగ్య కారణాలతో చికిత్స అనంతరం ముఖ్య మంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకున్న పట్టణానికి చెందిన గుండా వెంకాయమ్మ, బరిగెల భాగ్య త్రివేణిలకు ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను సిఫారసు మేరకు జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్ర ప్రదేశ్ డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్ సహకారంతో మంజూరైన రూ. 1,28,000 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను శనివారం బాధిత కుటుంబ సభ్యులకు ఉదయభాను చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఉదయభాను మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ఎన్డీయే కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా భరోసా కల్పిస్తుందని, వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పాఠశాలకు కుర్చీలు వితరణ

**విశాలాంధ్ర -పమిడిముక్కల:** ఐనపూరు జడ్పీ పాఠశాల కు రూ.15వేలు విలువైన కుర్చీలను దాత విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పసుమర్తి ఆంజనేయ శాస్త్రి వితరణ చేశారని ప్రధానోపాధ్యాయులు టి.వేణుగోపాలరావు తెలిపారు.ఈ సందర్భంగా దాత మాట్లాడుతూ పాఠశాల కు మౌలిక సదుపాయాల సమకూర్చే భాగంలో తన వంతుగా కుర్చీలు ఇవ్వటం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ దూడల దుర్గా భవాని కూడేరు సర్పంచ్ వీర్ల నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

### భూసార పరిక్షలపై అవగాహన

**విశాలాంధ్ర - కంచికచర్ల** : పాఠశాల స్థాయి భూసార పరిరక్షణ పథకంలో భాగంగా భూసార పరీక్షా కేంద్రం గొల్లపూడి టీం జెడ్పీ హైస్కూల్, కంచికచర్ల విద్యార్థులకు శిక్షణ నిర్వహించారు. వ్యవసాయ అధికారి రెంటపల్లి సురేష్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నేల ఆరోగ్యం, స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.


**CHANGE OF NAME & SURNAME**

I, **SREESUDHA JASTHI (Old Name) W/o DEVINENI PRATAP** resident of Flat No.401, 4th floor, Chandamama Elite, Sivalayam Street, VTC: Penamaluru, PO: Penamaluru, Krishna District, Andhra Pradesh, India., i have changed my name and surname as **(New Name) DEVINENI SRISUDHA W/o DEVINENI PRATAP** Hereafter my name and surname is known as **(New Name) DEVINENI SRISUDHA.**

**IN THE COURT OF THE VII ADDL SENIOR CIVIL JUDGE AT VIJAYAWADA**

**E.P. 150/2022 in OS 983/2012**

**BETWEEN:**
**Tadepalli Bala Krishna Rao (Died) and LRs R/o Peddibotlavari Street, Governerpet, Vijayawada**
**... Petitioners/ DHRs**
**And**
**1) Kanduri Uma Maheswarudu (Died)**
**2) K.Kanaka Durga W/o Uma Maheswarudu**
**3) K.Durga Sirisha D/o Uma Maheswarudu**
**5) K.Durga Swathi D/o Uma Maheswarudu**
All are Residens of 23-6-35, Satyanarayanapuram, Vijayawada **... JDRs**

The above E.P. is Posted to **28-11-2025** for the Appearence of JDRs. if you failed to appear on that date Personally or Through your advocate the matter will be decided in your obsence.

// By Order //

**P.V.Lakshmi, Advocate for DHRs**
**27-17-5, Peddibotlavari Street, Governerpet, Vijayawada**

**ప్రకటన**

నా క్లయింట్ అయినటువంటి గుగ్గిలం మణికంఠ, తండ్రి: వెంకటేశ్వరరావు, మల్లిఖార్జునపేట, డో.నెం.10-19-71, దినవాహివారి వీధి, విజయవాడ వారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియ చేయునది ఏమనగా నా క్లయింట్ అయిన టువంటి గుగ్గిలం మణికంఠ, ది. 04-11-2025నాడు సంతకము చేసిన రెండు ఖాళీ ప్రామిసరీనోట్లు, అలాగే తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్ కె.టి.రోడ్, విజయవాడ బ్రాంచెస్ సంబంధించిన సంతకము చేసిన రెండు ఖాళీ చెక్కులు నెంబర్లు: 01587307, 01587308 బ్యాగ్‌లో పెట్టుకొని బండిమీద మల్లిఖార్జున పేటలో ఉన్న తన ఇంటి నుండి బయలుదేరి కాళేశ్వరరావు మార్కెట్ దగ్గరకు వెళ్ళి చూడగా బండికి తగిలించిన బ్యాగ్ దారి మధ్యలో ఎక్కడో పోయినట్లుగా గమనంచినాడు. ఎంత వెదికిననూ కనిపించ లేదు. కావున ఎవ్వరికైననూ అవి దొరికన యెడల వాటిని ఉపయోగించకుండా ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

ఇట్లు
**కాటూరు నాగరాజు,** న్యాయవాది
దాసరి వారి వీధి, సూర్యారావుపేట,
విజయవాడ.
సెల్: 9030369410

**SESHADRI RAO GUDLAVALLERU ENGINEERING COLLEGE**
Seshadri Rao Knowledge Village, GUDLAVALLERU - 521 356, Krishna District, A.P.
Ph: 08674-273737/273888, 274649, Fax No.08674-273957

**Notification for Admissions into 1st M.Tech under Category "B" and Convener SPOT ADMISSIONS for the Academic Year 2025-26**

Applications for admission into **1st Year** M.Tech course under **Category B Admissions** may be obtained from the college office or downloaded from the college website **www.gecgudlavalleru.ac.in. Category B Seats: SE - 2, PEED - 2, MD - 2, VLSID & ES - 2 and CSE(AI&ML) - 2**

Filled in applications along with copies of relevant certificates should be submitted in the college office on or before **9 AM** of **17-11-2025** by paying the registration fee of **Rs.1,200/-** (Qualified) and Rs.1,600/-(Not Qualified) in the form of cash or D.D. The eligibility and admission will be as per the Government Orders. Annual Tuition Fee is **Rs.90,000/-**.

**Spot Admission to the Convener vacant seats : SE-5, PEED-4, MD-5, VLSID & ES - 4 & CSE(AI&ML) - 4 in 1st M.Tech will be conducted on 17-11-2025 at 10 AM as per guidelines of the Convener APPGECET-2025. Interested students shall appear for seletion and admission along with all original certificates. Tuition fee of Rs.90,000/-. For other details contact college office 9848779121.**

SRGEC/Advt/2025, dt.15-11-2025 Secretary & Correspondent

**శ్రీ రామా కోఆపరేటీవ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్**
రి.జి. నెం. హెచ్ 634
నెం. 48-7-19, ఈఎస్ఐ హాస్పటల్ రోడ్డు,
డా॥ కామినేని పట్టాభి భవన్, గుణదల, విజయవాడ - 520004.

**జనరల్ బాడీ (సర్వమహాజనసభ) సభ్యులకు నోటీస్**

పై సొసైటీ సభ్యులకు తెలియజేయునది ఏమనగా, సొసైటీ యొక్క సర్వమహాజన సభ **(General Body Meeting)** ది. **29-11-2025**వ తేదీ శనివారం సాయంత్రం **4.00 గం॥లకు** పై సంఘ కార్యాలయము నందు జరుగును. కావున సభ్యులందరూ తప్పక హాజరుకాగలరు.

**అజెండా**

1, అడిట్ రిపోర్ట్ 2024-2025పై చర్చ.
2) Sri Andavalli Satyanarayana President Advance తిరిగి చెల్లించుటపై చర్చ.
3) మన బిల్డింగ్‌పై మరో అంతస్తు నిర్మిణము మరియు లీజు విషయమై చర్చ.
4) ప్రెసిడెంట్ అనుమతితో ఇతర విషయములపై చర్చ.

**కుందుర్తి కుముద్వతి** జనరల్ సెక్రటరీ
**యామర్తి బాబూరావు,** అడ్వకేట్ ప్రెసిడెంట్, **9550333077**

# ఆలయాల అభివృద్ధి : ఎమ్మెల్యే మండలి

విశాలాంధ్ర-చల్లపల్లి : ఆలయాల అభివృద్ధి శుభపరిణామం అని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. చల్లపల్లి ప్రధాన సెంటరులో శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరస్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శనివారం ఉదయం ప్రత్యేక పూజలుచేసి శంఖుస్థాపన చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు వేమూరి శ్రీనివాసరావు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయకమిటీ గౌరవ అధ్యక్షుడు యార్లగడ్డ శ్రీనివాసరావు, కమిటీపెద్దలు ఎమ్మెల్యేను సత్కరించారు. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, వైఎస్ఎంపీపీ మోర్ల రాంబాబు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీటీసీలు మేకా బంగారుబాబు, మాలెం పాటి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ బొందలపాటి వీరబాబు, ప్రముఖులు నాదెళ్ల వెంకట నరసయ్య, మోర్ల శివ, వేముల హరికృష్ణ, అంబటి భువనేశ్వరరావు, తాతా ప్రదీప్, తుటారం ప్రసాద్, ఈవో పి.వి.మాధవేంద్రరావు, కమిటీపెద్దలు ఆత్మకూరి వెంకటేశ్వరరావు, నర్రా సురేంద్ర, ట్యాక్సీ ఓనర్లు, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

**రావెళ్ల ట్రస్ట్ రూ.15వేల విరాళం**

స్థానిక ప్రధాన సెంటరులో శ్రీలక్ష్మీవిఘ్నేశ్వరస్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తున్న నేపథ్యంలో రావెళ్ల కృష్ణసేవా సమితి చైర్మన్ రావెళ్ల ఉదయ్కుమార్ రూ.15వేల విరాళం అందజేశారు. శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చేతులమీదుగా ట్రస్ట్ అధ్యక్షుడు నిడమానూరి దిలీప్ కుమార్ ద్వారా కమిటీ పెద్దలకు నగదు అందించారు.

## బిర్సా ముండా 150 జయంతి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : గిరిజన హక్కుల కోసం పోరాడిన ఆదివాసీ వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం ఉదయం కలెక్టరేట్ లోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయం ఆవరణలో జన్ జాతీయ గౌరవ్ దివస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీకే. బాలాజీ పాల్గొని బిర్సా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**సైకిల్‌పై విధులకు కలెక్టర్ డీకే. బాలాజీ**

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలలో 3వ శనివారం ఉదయం కలెక్టరేట్‌లో శ్రమదానం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సైకిల్ పై వచ్చారు. కలెక్టరేట్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ డీకే. బాలాజీ తో పాటు అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం విధులకు కూడా సైకిల్ పైన వచ్చారు.

**పుస్తక పఠనంతో అధిక జ్ఞానం : ఎంఈఓ**

విశాలాంధ్ర-పెదపారుపూడి : సమాజంలో ప్రతి వ్యక్తి పుస్తక పఠనంతో అధిక జ్ఞానం పెంపొందించుకోవాలని ఎంఈఓ బొడ్డు శ్రీనివాస్, యలమర్రు గ్రంథాలయంలో ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి ధోనే శ్రీనివాస్ లు శనివారం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రంథాలయాల అధికారిణులు ఎం వి ఎస్ లక్ష్మి, జె విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన**

విశాలాంధ్ర-కంచికచర్ల : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రేడ్ 3 కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ పుస్తక ప్రదర్శనను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మెంబర్ యం.డి ఆలీమ్ ఆవిష్కరించారు. ప్రదర్శనలో వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శించారు. విద్యార్థులకు "ఆధునిక సమాజంలో గ్రంథాలయాల ఆవశ్యకత" అనే అంశం పై వ్యాసరచన పోటీ నిర్వహించడమైనది కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ ప్రముఖులు, పాఠకులు కవి, డ్రాయింగ్ టీచర్ నీలం సర్వేశ్వరరావు, క్రాఫ్ట్ మాస్టర్ మొండ్రు. కనకారావు, గవర్నమెంట్ తెలుగు ఉపాధ్యాయులు ఎస్కే.ఇస్మాయేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి వి. అమరేశ్వరి గ్రంథాలయాలని అక్కడి సౌకర్యాలని ఉపయోగించుకోవాలని కోరారు.

**అంగనవాడి కేంద్రంలో పుస్తకాలు వితరణ**

విశాలాంధ్ర-పెదపారుపూడి : అంగనవాడి కేంద్రానికి "బోధిసత్వ" ఫౌండేషన్ ఆర్థిక సహాయంతో కుర్చీలు చాపలు నోట్ బుక్స్ పలకలు పెన్సిల్ లు బలపాలు మిఠాయిలు ఆ గ్రామ సర్పంచ్ జువ్వనపూడి రాజు చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు ఆ ఫౌండేషన్ అధినేత ఇంటేటి వెంకట్, ప్రధాన కార్యదర్శి మద్దాల అశోక్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్త రాయవరపు కృపావరం తదితరులు పాల్గొన్నారు.

**వేణుగోపాలస్వామి దేవస్థానంలో విరాళం**

విశాలాంధ్ర-గంపలగూడెం : నెమలి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానమునకు తెలంగాణ రాష్ట్రం, ఖమ్మం వాస్తవ్యులు కె. నగేష్,రాధ దంపతులు గోదానం గోవుల గ్రాసం నిమిత్తం 50,121 రూపాయలు ఆలయ అసిస్టెంట్ కమిషనర్, కార్యనిర్వాహణాధికారిని నేల. సంధ్యకు అందజేశారు. దాతలకు శ్రీ స్వామివారి దర్శనం అనంతరం శ్రీ స్వామివారి చిత్రపటం, ప్రసాదములు అందజేయడమైనది.

**దేవస్థానం ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకారం**

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం నవంబర్ 15 : పెడన నియోజకవర్గం గూడూరు మండలం కంకటావలో శ్రీ ఉమా మహేశ్వర వేణుగోపాల వెంకటాచల స్వామి దేవస్థాన ధర్మకర్తల కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొని కొత్తగా చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన తోట విష్ణుమూర్తి, ఇతర సభ్యులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## నేడు కాపు వన సమారాధన

విశాలాంధ్ర - గుడివాడ : ఈ నెల 16న కాపు సంఘీయుల వన సమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘ పెద్దలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం స్థానిక ధనియాలపేటలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న ఓల్డ్ వాసమాంబ రైస్ మిల్లులో వన సమారాధన నిర్వహిస్తున్నట్లు, సంఘ నాయకులు గాంధీ తెలిపారు. ఈ సమారాధనలో గుడివాడ పరిసర ప్రాంతాలకు చెందిన సంఘీయులు పాల్గొనాలని సంఘ పెద్దలు విజ్ఞప్తి చేశారు. సమారాధనలో వివిధ సామాజిక వర్గాలకు చెందిన ఆత్మీయులు కూడా పాల్గొంటారని సమావేశంలో నాయకులు పాల్గనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రకటనలో కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.

**13న జాతీయలోక్ అదాలత్**

విశాలాంధ్ర, కూచిపూడి : రాజీమార్గమే రాజమార్గం ధ్యేయంగా మండల న్యాయ సేవాధికారసంస్థ ఆధ్వర్యంలో మొవ్వ జ్యూడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టులో డిసెంబర్ 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ నుకక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని న్యాయసేవాధికారికసంస్థ చైర్మన్, న్యాయమూర్తి స్వర్ణలతాఒల్లామార్కా పిలుపునిచ్చారు.

**రామలింగేశ్వర దేవస్థానంలో ఆధ్యాత్మిక శోభ**

విశాలాంధ్ర, కూచిపూడి : బహుళ దశమి, ఏకాదశి తిథులలో కూచిపూడి శ్రీ గంగా బాలా త్రిపుర సుందరి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తుల సహాయ సహకారాలతో అర్చకులు పలు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

**ఓగిరాలలో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర**

విశాలాంధ్ర,ఉయ్యూరు : పరిసరాల పరిశుభ్రత పాటించి స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర సాధనలో భాగస్వాములమవుదామని చినఓగిరాల సర్పంచ్ యెనిగళ్ల శిరీష అన్నారు. స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వ హించిన కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయిచారు. ఈసందర్భంగా గ్రా మంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో శేషగిరిరావు, తహసీల్దార్ సురేష్ కుమార్, ఏఎంసీ చైర్మన్ ప్రవీణ్ కుమార్, టీడీపీ గ్రామ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుం బరావు పాల్గొన్నారు.

## అంగన్వాడి స్కూల్లో స్వర్ణ ఆంధ్రా

విశాలాంధ్ర-మచిలీపట్నం : స్వచ్ఛ ఆంధ్రా స్వర్ణాంధ్ర చేపట్టడంతో మన ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని కృష్ణాజిల్లా రైతు అధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్రా,స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం చేపట్టాలని మన గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.స్వర్ణ ఆంధ్రా,స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం అన్ని వర్గాల వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాల, కళాశాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు తదితర విభాగాలలో అంకిత భావంతో ప్రతి ఒక్కరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని అయన తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు పెరుగుతాయని, దోమల వల్ల మలేరియా డెంగ్యూ, టైఫాయిడ్ ,కలరా వంటి రోగాలు ప్రబలుతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ శ్రీహరి, వీఆర్వో సుబ్బయ్య దాసు,పీతా రాము, బొమ్మిడి ఏడుకొండలు, బొలిశెట్టి నాని, వీర చిన్నకొక్కిలి గద్ద ప్రభుదాస్, బొమ్మిడి చిన్న ఏడుకొండలు,తిరుమల శెట్టి పిచ్చయ్య,సేరు నరసింహారావు, గోకపై విజయ్ కుమార్, బోట్ల రాజేష్, సచివాలయం సిబ్బంది, డ్వాక్రా బుక్ కీపర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం లు , ఆశా వర్కర్లు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సెలూన్ షాపు ప్రారంభం**

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రాజేంద్రనగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ షాపును వైద్యులు మాగంటి శ్రీనివాస్, అయన సతీమణి మాగంటి కృష్ణశ్రీలు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడివాడ ఐఎంఏ అధ్యక్షుడు డా॥ మాగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ అందం ఆత్మవిశ్వాసాన్ని తీసుకొస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి**

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం నవంబర్ 15 : బీసీ సంక్షేమ సంఘ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు శనివారం కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో కృష్ణా జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే వి వి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏదైతే బీసీలకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పి కల్పించకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం దీనిపై మా రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు హైకోర్టులో ఫిల్ వేయడం తో ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు ఎన్నికలకు వెళ్లే నిర్ణయం వెనక్కి తీసుకుని కులగన్న జనగణ జరిగిన తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ సంక్షేమ సంఘం నియోజకవర్గ యువత అధ్యక్షులు భాస్కర్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి టి రాజ్యలక్ష్మి టి శిరీష ఎం దేవిక షేక్ మూతిజు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-మోపిదేవి : కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం, మోపిదేవి గ్రామములో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేనా సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానమునందు స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ విశ్వావసు నామ సంవత్సర మార్గశిర శుద్ధ పంచమి అనగా ది. 25-11-2025 మంగళవారం నుండి ది. 27-11-2025 గురువారం వరకు త్రయాహ్నిక దీక్షా పూర్వకముగా షష్ఠి కళ్యాణ మహోత్సవాలు చేస్తారు.

**షష్ఠి కళ్యాణ మహోత్సవాలు :**

25-11-2025 మార్గశిర శుద్ధ పంచమి మంగళవారం ఉదయం 11 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని "పెండ్లి కుమారుని" చేయుట. రాత్రి 7 గంటలకు : యాగశాల ప్రవేశము, విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవచనము, ఋత్విగ్వరణ, అంకురారోపణ, వాస్తుపూజ, బలిహరణ. నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగము ది. 26-11-2025 మార్గశిర శుద్ధ షష్ఠి బుధవారం ఉదయం 6 గంటలకు ప్రాతః కాలార్చనలు, గోపూజ, నిత్యహోమము, బలిహరణ. ఉదయం 11 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవము, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థప్రసాద వినియోగము. సాయంత్రం 6 గంటలకు: మయూర వాహనం పై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము (రావివారిపాలెం గ్రామము వరకు) ది. 27-11-2025 మార్గశిర శుద్ధ సప్తమి గురువారం ఉదయం 6 గంటలకు ప్రాతః కాలార్చనలు, గోపూజ, నిత్యహోమము, బలిహరణ. పంచామృతస్నపన, వసంతోత్సవము మహ పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగము ఉదయం 11 గంటలకు శేష వాహనం పై శ్రీ స్వామి వారి గ్రామోత్సవము (రావివారిపాలెం గ్రామము వరకు) రాత్రి 7 గంటలకు : ద్వాదశ ప్రదక్షిణలు రాత్రి 8 గంటలకు శ్రీ స్వామి వారికి పుష్పశయ్యాలంకృతపర్యంక సేవ. తీర్థ ప్రసాద వినియోగము ది.25-11-2025 నుండి ది. 27-11-2025 వరకు షష్ఠి ఉత్సవములయందు ఆర్జిత సేవలన్నియు రద్దు చేయడమైనది. ది. 26-11-2025 బుధవారం శ్రీస్వామి వారి దివ్య కళ్యాణం మాత్రమే జరుపబడును. పై వైదిక కార్యక్రమములన్ని బ్రహ్మశ్రీ కొమ్మూరు ఫణికుమార్ శర్మ బుద్ధ పవన్ కుమార్ శర్మ ఉప ప్రధాన అర్చక మరియు ఆలయ వేద పండితుల ఆధ్వర్యమున జరుపబడును. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ కమిషనర్ దాసరి శ్రీరామ వరప్రసాదరావు మోపిదేవి జడ్పిటిసి సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

విశాలాంధ్ర-పెడకూరపాడు: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం జరుపుతూ, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులకు నివేసిన స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలంటూ పెడకూరపాడు మండల ఏపీడబ్ల్యూజే అధ్యక్షులు మునగోటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గత పాలకులు సొంత నిధులతో స్థలాలు కేటాయిస్తామని చెప్పి ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. తప్పితే ఆచరణకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకొని స్థానిక రెవెన్యూ విభాగం ద్వారా తమకు స్థలాలు కేటాయించి ఇళ్ల నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయింపు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు సహకరించాలని తహసీల్దార్ ధనలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. పాత్రికేయులు ఈ కార్యక్రమంలో గోగులపాటి దాసు భూపతి హనుమయ్య, పరగటి రాజు, పరుచూరి పూర్ణచంద్రరావు, చెన్నం శెట్టి బాజీ బాబు, వెరితోటి అనిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు శనివారం పంపిణీ చేశారు. 13వ వార్డ్‌కి చెందిన వల్ల హుస్సేన్ పీరా రూ.1,50,906లు, 17వ వార్డ్‌కి చెందిన కోరుకుండ చైతన్యపాత్రకి రూ.40,360లు, 18వ వార్డ్‌కి చెందిన మోకా దుర్గాప్రసాద్‌కి రూ.31,759లు చెక్కులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు ఇట్టా పెంచలయ్య, ఇట్టా భాస్కర్, కాటాబత్తిన నిర్మల, తాడిబోయిన భాస్కర్, ఉయ్యాల శ్రీనివాసరావు, గోలి సౌరి, దామర్ల దుర్గారావు, తాడిబోయిన గోపి, ఉద్దంటి ధనుజ్, కాకుమాను కుమార్, కాకర్ల సాంబశివరావు, సౌకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై దృష్టి పెట్టండి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పరిసరాల శుభ్రత, పారిశుద్ధ్యం, పర్యావరణ స్థిరత్వమే లక్ష్యంగా ప్రతి నెలా "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. పట్టణంలోని లెనిన్ నగర్ స్తూపం వద్ద జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన "స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర " కార్యక్రమంలో యరపతినేని పాల్గొన్నారు. ఈసందర్భంగా అక్కడి పరిసరాలను మునిసిపల్ కార్మికులతో కలిసి శుభ్రం చేసిన ఆయన మొక్కలు నాటారు. అనారోగ్య సమస్యల గురి కాకుండా చూసుకునే బాధ్యత అందరిదని యరపతినేని సూచించారు. మున్సిపల్ కమిషనర్ ఎ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తహసీల్దార్ మధుబాబు, తెదేపా పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పిల్లి చెన్నారావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు కామిశెట్టి రమేష్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మున్సిపల్ అధికారులు పాఠశాల విద్యార్థులు, ప్రజలతో ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు.

# సమగ్ర కుల జగనణన జరిపించాలి : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక సంస్థల ఎన్నికలకు బీసీల జనాభా దామాషా మేరకు చట్టబద్ధ రిజర్వేషన్లు అమలయ్యేలా, రాష్ట్ర ప్రభుత్వం ముందుగా డెడికేటెడ్ కమిషన్ ద్వారా సమగ్ర కుల గణన జరిపించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మర క్రాంతి కుమార్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక చుట్టగుంట బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కుల జనగణన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం వేయడం అందరికి తలిసిందే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల వాగ్దానం మేరకు సమగ్రంగా బీసీ కులాల జనగణన జరిపించాలన్నారు. అసలు 139 బీసీ కులాలలో ఎవరు-ఎంత శాతం జనాభా ఉన్నారో తెలియకుండా, ఎవరికిని-ఎంతెంత రిజర్వేషన్లు అమలు జరుపుతారని వారు ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీం కోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెం టుచే మరో చట్టం చేయించాల్సి ఉందన్నారు. ఆపై పెంచిన బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం షెడ్యూల్ తొమ్మిదిలో పెట్టించాలన్నారు. అలాగే బీసీ కులాలలోని అన్ని సామాజిక వర్గాలకు సమన్యాయం దక్కాలంటే విద్యా ఉద్యోగాలలో ఏ విధంగా ఏబిసిడి వర్గీకరణ జరిగిందో, అదేవిధంగా స్థానిక సంస్థల రిజర్వేషన్లను కూడా వర్గీకరించి మాత్రమే అమలు జరపాల్సి ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల గడువు ముగియటకు అటు-ఇటుగా 6 నెలల వ్యవధిలో ఎన్నికలు నిర్వహించుకునే వేసులుబాటు ఉన్నందున, మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి, చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లను అమలు జరపాలన్నారు. సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర నాయకులు బాదినేడి వంశీకృష్ణ, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ పారేపల్లి మహేష్, కోలా అశోక్, వెంకటేష్, పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చట్టవిరుద్ధ కార్యకలాపాలపై పోలీసు విభాగం మరింత కఠిన వైఖరి అవలంబిస్తున్నట్లు ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పరిధిలోని పేకాట శిబి రాలు, వ్యభిచారం, ఇతర అసాంఘిక కార్య కలాపాలను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు ప్రారంభించినట్టు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ ఆదేశాల మేరకు ప్రత్యేక పర్యవేక్షణ బృందాలు ఏర్పాటుచేసి గ్రామాలు, కాలనీలు, సంశయాస్పద ప్రాంతాల్లో నిరంతర దాడులు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు నిర్వహించి పేకాట నిర్వహిస్తున్న గుంపులు, చట్టవిరుద్ధ కార్యకలాపాలు నిర్వహించిన వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు వివరించారు. అసాంఘిక కార్యకలాపాలు సమాజంలో అసాంతి వాతావరణానికి దారితీస్తాయని, ప్రజాశాంతికి విఘాతం కలిగించే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని ఎస్సై

## పాడి పరిశ్రమతో రైతులకు ఆర్థిక పరిపుష్టి

విశాలాంధ్ర-పొన్నూరు: జిల్లా వ్యవసాయ శాఖ ఆత్మ ప్రాజెక్టు పశువర్ధక శాఖ సహకారంతో శనివారం పొన్నూరు మండలం బ్రాహ్మణ కోడూరు గ్రామంలోని పశువైద్యశాలలో పాడి పశువుల పెంపకం, యాజమాన్యం లింగ నిర్ధారిత వీర్యం ప్రాధాన్యత, ప్రయోజనాలు అనే అంశంపై పాడిరైతులకు అవగాహన కల్పించారు. జిల్లా ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకటేశ్వరరావు, పొన్నూరు డివిజన్ అగ్రికల్చరల్ అసిస్టెం ట్ డైరెక్టర్ రామ కోటీ శ్వరి, బ్రాహ్మణ కోడూరు పశువైద్యులు పి.శ్రీనివాసరెడ్డి, ములుకుదురు పశువైద్యులు డాక్టర్ యాస్మిన్, మునిపల్లెపశు వైద్యులు డాక్టర్ ఉష, చింతలపూడి పశువైద్యులు డాక్టర్ శైలజ, రైతులు పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి కిసాన్ యోజన పీకేసీ కార్డులని గోకులం షెడ్లును, మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కింద పశుగ్రాసాల సాగును విరివిగా వాడుకోవాలని రైతులకు వివరించారు.

### సుస్థిర వ్యవసాయాభివృద్ధికి

## సహకార వ్యవస్థ కీలకం : డీసీఎంఎస్ చైర్మన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సుస్థిర వ్యవసాయాభివృద్ధికి సహకార వ్యవస్థ కీలక భూమిక పోషిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్ వడ్రాణం హరిబాబు పేర్కొన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు గుంటూరు డీసీఎంఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం కార్యాలయ ప్రాంగణంలో ఆయన జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ రైతుల సంక్షేమం, పారదర్శకత సేవలు, మెరుగైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించటం డీసీఎం ఎస్ లక్ష్యమన్నారు. ఈ సహకార ఉద్యమం లోని ఏడు రంగులు ఐక్యత, నమ్మకం, సేవాభావం, నవీనత వంటి విలువలను ప్రతిబింబిస్తుందని తెలిపారు. సహకారం ద్వారా సమృద్ధి సాధించే భారత లక్ష్యానికి ప్రతీకగా ఇవి నిలుస్తాయన్నారు. రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని చెప్పారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశేష కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 'సహకారం నుండి సమృద్ధి-ఆత్మ నిర్భర్ భారత్ సాధకాలుగా సహకార సంఘాలు' అనేది 2025 సంవత్సర థీమ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆపరేటివ్ జోనల్ ఆఫీసర్ వేదాంత్ రెడ్డి, డీసీఒ వీరాచారి, సేనారెడ్డి, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరగోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

### డాక్టర్ ఉమా శంకర్‌కు

## 'స్టార్ సంపూర్ణ రెసిడెన్షియల్ ఎక్సలెన్స్' అవార్డు

డైరెక్టర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ స్టార్ సంపూర్ణ రెసిడెన్షియల్ ఎక్స్‌లెన్స్' పురస్కారం అందుకు న్నారు.

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్టార్ సంపూర్ణ ఫాక్సీ రెసిడెన్షియల్ కాన్ఫరెన్స్-2025 బోనాలో జరిగింది. మహిళల ఆరోగ్యం నిమిత్తం విశిష్ట సేవలు చేసిన వారికి స్టార్ సంపూర్ణ రెసిడెన్షియల్ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ అంద జేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుం టూరు పట్టణం నుంచి సీని యర్ గైనకాలజిస్ట్, అహల్య ట్రస్ట్ ద్వారా మహిళల కోసం చేసిన మెడికల్ క్యాంప్స్, వైద్యుల నైపుణ్యం పెంచడానికి సమావేశాలు, వర్క్ షాప్స్ ఏర్పాటు చేసినందుకు ఫాక్సీ ప్రెసిడెంట్ డాక్టర్ సునీత తండుల్ వాడ్కర్ ఈ పురస్కారాన్ని అందజేశారు. గుంటూరులోని వైద్యులు, తన సహచర వైద్యులు డాక్టర్ ఉమా శంకర్‌కు శుభా కాంక్షలు తెలియజేశారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

## గ్రంథాలయాలు జ్ఞాన ప్రబోధానికి ఆధార స్తంభాలు

విశాలాంధ్ర-ఈపూరు: గ్రంథాలయాలు జ్ఞాన ప్రబోధానికి ఆధార స్తంభాలు అని ఎంఈఓ ఏ రామ తులసి అన్నారు. మండల కేంద్ర మైన ఈపూరు గ్రంథాలయం నందు శనివారం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన కార్యక్రమం పుస్తక పఠన ప్రాముఖ్యత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రామ తులసి హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలపై అవగాహన కలిగించేందుకు వారోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానంతో బాటు మానసిక, శారీరక ఆరోగ్యం కలుగుతుందన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కథల పోటీలను ఆమె ప్రారంభించారు. గ్రంథాలయ అధికారిని నాగలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్ని దశలను ప్రభావితం చేయగల వ్యాధి 'మధుమేహం'

- 'మధుమేహం'పై అవగాహన కార్యక్రమంలో డాక్టర్ రాఘవ శర్మ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : మధుమేహం చిన్ననాటి నుంచి వృద్ధాప్యం వరకు జీవితంలోని అన్ని దశలను ప్రభా వితం చేయగల వ్యాధి అని లలితా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పివి రాఘ వశర్మ పేర్కొన్నారు. మధుమేహంతో జీవించే ప్రతి ఒక్కరికీ సమగ్ర వైద్య సేవలు, సహాయక వాతావరణం, ఆరోగ్యాన్ని, గౌరవాన్ని స్వీయ నిర్వ హణను ప్రోత్స హించే పాలసీలు అందుబాటులో ఉండాలనే దానిపై డబ్ల్యు హెచ్ఓ దృష్టి సారి స్తుందన్నారు. వరల్డ్ డయాబెటీస్ డే సందర్భంగా లలితా హాస్పిటల్ ప్రాంగ ణంలో 'మధుమేహం'పై అవగాహన, ఉచిత వైద్య శిబి రాన్ని గుంటూరు సిటీ డయాబెటిస్ అసోసియేషన్, లలితా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ప్రజలకు ఉచిత షుగరు, రక్తపోటు పరీక్ష, ఎత్తు, బరువు, బీఎంఐ చెక్ చేశారు. మొత్తం 340 మంది ఈ ఉచిత పరీక్షా సేవలను సద్వినియోగం చేసుకున్నారు. డయాబెటిస్ ఉన్న వారికి హార్ట్ అటాక్లు, బ్రెయిన్ స్ట్రోక్లు వచ్చే ప్రమాదం, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి చూపు కోల్పోవడం, పెరిఫెరల్ వాస్కులర్ డిసీజ్ (పివిడి), డయాబెటిక్ ఫుట్ కారణంగా కాళ్లు కోల్పోయే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుందని, ఇలాంటి తీవ్రమైన సమస్యలను నివారించడానికి ప్రతి సంవత్సరం రిస్క్ ఫ్యాక్టర్ చెకప్ చేయించుకోవాలన్నారు. శిబిరంలో న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ పి. విజయ, సీనియర్ డయాబెటాలజిస్టులు డాక్టర్ పద్మావతిదేవి, డాక్టర్ రామ కుమార్, డాక్టర్ ఈదర కృష్ణమూర్తి, బి.వి.సుధీర్ తదితర వైద్యులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక రంగానికి ప్రత్యేక ప్యాకేజీ అందించాలి

**ఏపీ ప్రజానాట్యమండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ**

**విశాలాంధ్ర- అమరావతి:** వెనకబడిపోతున్న శాస్త్రీయ సాంస్కృతిక కళా నాటక రంగాలను అభివృద్ధిపరిచేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భాషా సాంస్కృతి క శాఖ అలాగే సృజనాత్మక సమితి విజయవాడ ఆధ్వర్యంలో వెనకబడిన గ్రామీణ ప్రాంతాలలో శాస్త్రబద్ధమైన నాటకాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు విజ్ఞానాన్ని వినోదాన్ని వికాసాన్ని అందిస్తున్న ఆయా సంస్థల ద్వారా కళాకారులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరా పట్నం రామకృష్ణ అన్నారు. పాములపాడు లో శ్రీ లక్ష్మి శ్రీనివాసా కళా సమితి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీలక్ష్మి తిరుపతమ్మ జీవిత చరిత్ర నాటక ప్రదర్శన సందర్భంగా జరిగిన సభలో రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. సభకు నటులు వి నరసయ్య సూర్య అధ్యక్షత వహించారు. రామకృష్ణ మాట్లాడుతూ సాంస్కృతిక నాటక రంగాలను అభివృద్ధి పరచ డంలో ప్రభుత్వం నియోజవర్గ కేంద్రాలలో నాటక అకాడమీలను ఏర్పాటు చేసి కళాకారులను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం సాంస్కృతిక రంగాన్ని అభివృద్ధిపరిచేందుకు ప్రత్యేక ప్యాకేజీని ఏర్పాటు చేయాలని గతంలో కళాకారులకు ఇవ్వాల్సిన పెండింగ్ డబ్బులను విడుదల చేయాలని కోరారు. నాటకంలో శ్రీ వెంకటేశ్వర స్వామి పాత్రధారి ప్రజానాట్య మండలి పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపట్నం రామకృష్ణ పోషించగా గోపయ్యగా నల్లమోతు సాంబశివ రావు, తిరుపతమ్మ రమ ణాంజలి, రంగ మాంబ, కె ముక్కంటి వెంగమాంబ, ఎం శ్రీనివాసరావు తదితర నటులు పాల్గొని నాటకాన్ని ప్రదర్శించారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 798 / 2025**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Between :**
UCO BANK,
Main Branch,9/1, Arundelpet, Guntur City, Guntur Dist, A.P. - 522 002. Rep. by its Authorized Officer/Asst. General Manager. ...APPLICANT

And:

1. Mittapalli Ramesh Babu,R/o.Door No. 4-19-94/1/A, 6th Lane, Vikas Nagar, Guntur-522 006
...DEFENDANT No.1

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **09-12-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

**మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ గారి కోర్టులో**

**E.A.No.2/2025 in E.P. No.95/2024 in O.S.No.211/2022**

ఎదిరి:
బ్యాంక్ ఆఫ్ బరోడ తరుపున చీఫ్ మేనేజర్, జె.కె.సి. కాలేజి రోడ్ బ్రాంచి, గుంటూరు.
- పిటీషనర్

మరియు

మద్దినేని ధృువ కుమార్ మరియు ఇతరులు
-రెస్పాండెంట్స్.

To,
**R-3**: తుమ్మల శివ గంగాధరరావు, తండ్రి: అప్పారావు,
**R-4**: తుమ్మల వెంకట లక్ష్మి భర్త: శివ గంగాధరరావు,
3,4 వారి అడ్రస్: డోర్ నెంబర్: 8-335, పేరేచర్ల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా.

పిటీషనర్ బ్యాంక్ వారు మీ వగైరాల పైన, పైన తెలిపిన నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసి రెస్పాండెంట్‌లు 3,4 అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి నుండి నోటీసులు పంపిననూ కాలయాపన చేయుటకు గానూ మీరు వాటిని తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు నిమిత్తం **ది.02-12-2025కు** వాయిదా వేసినారు. కనుక **ది.02-12-2025 ఉదయం 10-30 గంటలకు** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా కాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల తెలియజేయవలెను. లేనియెడల పై పిటీషన్‌ను శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది: 02-12-2025**
**యన్. దుర్గా ప్రసాద్**
పిటీషనర్ తరుపు న్యాయవాది

**మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి సీనియర్ డివిజన్ గారి కోర్టులో**

**E.A.No.3/ 2025 in E.P. No.95/2024 in O.S.No.211/2022**

ఎదిరి:
బ్యాంక్ ఆఫ్ బరోడ తరుపున చీఫ్ మేనేజర్, జె.కె.సి. కాలేజి రోడ్ బ్రాంచి, గుంటూరు.
- పిటీషనర్

మరియు

మద్దినేని ధృువ కుమార్ మరియు ఇతరులు
-రెస్పాండెంట్స్.

To,
**R-3**: తుమ్మల శివ గంగాధరరావు, తండ్రి: అప్పారావు,
**R-4**: తుమ్మల వెంకట లక్ష్మి భర్త: శివ గంగాధరరావు,
3,4 వారి అడ్రస్: డోర్ నెంబర్: 8-335, పేరేచర్ల గ్రామం, మేడికొండూరు మండలం, గుంటూరు జిల్లా.

పిటీషనర్ బ్యాంక్ వారు మీ వగైరాల పైన, పైన తెలిపిన నెంబరు పిటీషన్‌ను దాఖలు చేసి రెస్పాండెంట్‌లు 3,4 అయిన మీకు అనేక పర్యాయములు శ్రీ కోర్టు వారి నుండి నోటీసులు పంపిననూ కాలయాపన చేయుటకు గానూ మీరు వాటిని తీసుకోనందున, శ్రీ కోర్టు వారు పేపర్ పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు నిమిత్తం **ది.02-12-2025కు** వాయిదా వేసినారు. కనుక **ది.02-12-2025 ఉదయం 10-30 గంటలకు** మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా కాని శ్రీ కోర్టువారి ఎదుట హాజరై మీకు ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల తెలియజేయవలెను. లేనియెడల పై పిటీషన్‌ను శ్రీ కోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడును.

**వాయిదా తేది: 02-12-2025**
**యన్. దుర్గా ప్రసాద్**
పిటీషనర్ తరుపు న్యాయవాది

## కేఎల్‌యూలో పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రధానోత్సవం

**విశాలాంధ్ర-తాడేపల్లి :** వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలోని పూర్వ విద్యార్థులకు పురస్కారాల ప్రదానోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో, పలు సంస్థల్లో పలు హోదాల్లో ఉన్నటువంటి వారికి, వారు సాధించిన విజయాలకు గుర్తుగా ఈ వేడుక నిర్వహిస్తున్నట్లు పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్ శ్రీకావ్య తెలిపారు. ప్రతి సంవత్సరం అలుమ్ని అవార్డ్స్ ఇదేవిధంగా నిర్వహించి తమ పూర్వ విద్యార్థులను సత్కరించు కుంటా మని ఆమె తెలిపారు. తమ విద్యార్థులు ఇంత ఎత్తుకు ఎదగటం తమకి గర్వకారణమన్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధి వర్మ, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి పలు ఎంఎన్‌సీ కంపెనీలలో వివిధ హోదాల్లో దేశ విదేశాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులను చూస్తుంటే తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నారు. ఇలాగే తమ పూర్వ విద్యార్థులు మరింత ఎత్తుకి ఎదిగి, మరిన్ని హోదాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఇలాంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టిన పూర్వ విద్యార్థుల విభాగం డైరెక్టర్ డాక్టర్ కెసిహెచ్ శ్రీకావ్యను అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం పూర్వ విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేసి సత్కరించారు. ప్రస్తుతం ఏఐ టెక్నాలజీ, రోబోటిక్స్, డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ వంటి కోర్సుల్లో ఎలా ప్రావీణ్యం సాధించాలనే విషయాలతో పాటు అవకాశాలు ఎలా అందిపుచ్చుకోవాలనే విషయాలపై అవగాహన కల్పించారు. యూనివర్సిటీ విద్యార్థులు, పూర్వ విద్యార్థులను టెక్నాలజీ రంగంలో ఉన్న వివిధ సందేహాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రో వీసలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, విద్యార్థి సంక్షేమ విభాగం ఇంచార్జి డీన్ డాక్టర్ కెఆర్ఎస్ ప్రసాద్, స్కిల్ డెవలప్మెంట్ డీన్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.సోని తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర బ్యాడ్జీలతో ఆర్టీసీ ఉద్యోగులు నిరసన

**విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ :** చిన్న చిన్న పొరపాట్లకు ఆర్టీసీ ఉద్యోగులను అక్రమంగా విధుల నుంచి తొలగించడాన్ని నిరసిస్తూ శనివారం ఎంప్లాయిస్ యూనియన్ గుంటూరు-1, 2 డిపో కమిటీల ఆధ్వర్యంలో ఉద్యోగులు శనివారం ఎర్ర బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. ఈ మధ్యకాలంలో ఉద్యోగులు ఎంతో ఒత్తిడితో విధులు నిర్వహిస్తున్నారని, అయినా యాజమాన్యం మన పట్ల ఎటువంటి సానుభూతి తెలియజేయకపోగా చిన్న చిన్న పొరపాట్లకు జిల్లాలో అక్రమంగా దాదాపు 11 మందిని విధుల నుంచి తప్పించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్యూటీలు చేయడం చేతకాకపోతే ఉద్యోగాలు మానేసి ఇళ్ళల్లో కూర్చోవాలంటూ గుంటూరు-1 డిపో మేనేజర్ చెబుతున్నారని, ఇంత దుర్మార్గం ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు. మన ఉద్యోగాలు తొలగించడం కోసం అధికారులు జిల్లాకు ఒక రూల్, డిపోకు ఒక రూల్ పెట్టుకున్నారని ఆరోపించారు. పేరుకు మాత్రమే మనం ప్రభుత్వ ఉద్యోగులమని కానీ డబ్ల్యూఎఫ్‌టీ వచ్చిన తరువాత చిన్న చిన్న కారణాలకి ఉద్యోగాలు తొలగిస్తు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగాలు ప్రమాదంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులలో అక్రమ సస్పెన్షన్‌లకు వ్యతిరేకంగా పోరాడి ఉద్యోగాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిపో-1 యూనియన్ కార్యదర్శి జె.రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బేడ బుడగ జంగాలకు కుల ధృవీకరణ పత్రం అందజేత

**విశాలాంధ్ర- పెదకూరపాడు:** క్రోసూరు మండల కేంద్రమైన క్రోసూరులో పెదకూరపాడు నియోజవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సీపీఐ కార్యదర్శి పోతుగంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బేడ బుడగ జంగాలకు కొన్ని వేల సంవత్సరాల నుండి కుల ధ్రువీకరణ పత్రం లేక వారి పిల్లలు పెద్ద చదువులు పోలేక ఇబ్బం దులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినత పత్రాన్ని అందించారు. రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వివిధ సమస్యలతో కూడిన వినతి అందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రవీణ్ స్పందించి స్థానిక అధికారులతో కలిసి వారి సమస్యను పరిష్కరించే దిశగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు యాదగిరి కొండలు దేవదాసు అఖిల భారత యువజన సమైక్య పోతుగంటి నాగరాజు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL**
D.No.31-31-21, SRI SAI BABA STREET, DABAGARDENS, VISAKHAPATNAM.

**O.A. No. 723 / 2025**

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

**Between :**
INDIAN BANK, Main Branch,Naaz Center, Guntur, Rep. by its Chief Manager. ...APPLICANT

And

1. M/s.Vijaya Lakshmi Traders, Rep. by its Proprietor-Gajavalli Venkata Satyanarayana (Borrower), Registered Office:A-24-11-191,Beside TSR Hardware,Patnam Bazar, Guntur.
2. GajavalliVenkata Satyanarayana, S/o. Venkateswarlu (Guarantor),R/o.D.No.4-5-61/16, Saibaba Road, 2nd line,Santhi Nagar, Chandramouli Nagar, Guntur-522006.
3. GajavalliSarada, W/o.Venkata Satyanarayana (Guarantor),R/o. D. No. 4-5-61/16, Saibaba road, 2nd line, Santhi Nagar, Chandramouli Nagar, Guntur-522006.
4.M/s.Vijaya Tripura Cold Storage (Partnership Firm) R/o.Kesinenipalli, Thripurantakam Mandal, Prakasam, District.A.P. ...DEFENDANTS

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts due to Banks and Financial Institutions Act.1993 against you for the recovery of some mentioned therein together with current and future interest and other reliefs. You are here by summoned to appear and file Written statement before this tribunal at **10.30am** or at such time immediately thereafter according to the convenience of Tribunal on **09-12-2025** to answer the claim. If you intend to file any documents, you may file the same with a list along with the written statement. You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. Take notice that, in default of, your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.

**REGISTRAR, DEBTS RECOVERY TRIBUNAL, VISAKHAPATNAM**

## మూడేళ్లకొకసారి ఎన్నికలు నిర్వహించాలి

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** ది గుంటూరు పట్టణ విశ్వ బ్రాహ్మణ సంఘం బైలా ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకొక సారి ఎన్నికలు నిర్వహించాలని విశ్వబ్రాహ్మణ సంఘీ యులు ఆ సంఘం గౌరవ అధ్యక్షులు బ్రహ్మశ్రీ శంభాన వీరభద్రాచారికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఈ మేరకు శనివారం విశ్వబ్రాహ్మణ సంఘీయులు గౌరవ అధ్యక్షులు వీరభద్రాచారికి, విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ డెవలప్‌మెంట్ సభ్యులు తిరువళ్లూరి పద్మావతి, కోశాధికారి చదరందరి పట్నంకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తలూరి వీర బ్రహ్మ చార్యులు, కార్యవర్గ సభ్యులు పామర్తి మోహనరావు, జంపని నాగేశ్వరరావు, బి.నాగయ్య చారికి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం విశ్వ బ్రాహ్మణ సంఘీయులు మాట్లాడుతూ ప్రతి మూడు సంవత్సరాలకు నిర్వహించాల్సిన విశ్వ బ్రాహ్మణ సంఘం పాలకవర్గ ఎన్నికలు 9 సంవత్సరాలు గడుస్తున్న నిర్వహించకపోవడం దారుణమని ధ్వజమెత్తారు. ఎన్నికలు నిర్వహించమని గత ఐదు సంవత్సరాల క్రితం గౌరవ అధ్యక్షులను కోరినట్లు తెలిపారు. అందుకు స్పందించిన సంఘం గౌరవ అధ్యక్షులు కంచి కామాక్షి కమ్యూనిటీ హాలు రెండవ అంతస్తు నిర్మాణం పూర్తయిన తరువాత నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అది ఇప్పటికీ కార్యరూపం దాల్చలేదని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాలుతో సంబంధం లేకుండా ఎన్నికలు నిర్వహించాలని విన్నవించినట్లు వారు పేర్కొన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో సంఘం మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరువళ్ళూరి వెంకట రమణ, మాజీ ఉపాధ్యక్షులు ఈశ్వరాచారి, సంఘం సభ్యులు సంబరం మణి, వేముల సూరిబాబు, లావేటి శంకు, కనకాచారి, సుధీర్, మోహన్ ఉన్నారు.

## 'పర్యావరణ పరిరక్షణ'పై డ్రాయింగ్ పోటీలు

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని మహిళా బాలల గ్రంథాలయం నందు గ్రంధాలయ అధికారి బి.శకుంతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'పుస్తక ప్రదర్శన'ను రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ అడల్ట్ ఎడ్యుకేషన్, గ్రంధాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు చావ బోసు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పుస్తక పఠన ప్రాముఖ్యతను విద్యార్థినీలకు తెలియజేశారు. తదుపరి పర్యావరణ పరిరక్షణపై డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. వివిధ స్కూల్స్, కాలేజీ విద్యార్థినీ, విద్యార్థులకు, గ్రంథాలయ పాఠకులు సుమారు 80 మందిపైగా హాజరైయ్యారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పి.కోటేశ్వరి, పి.సుధాకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి : జీవి

విశాలాంధ్ర-వినుకొండ : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్య, ఉద్యోగాల్లో 2 నుంచి 3%కి పెంచిన క్రీడా రిజర్వేషన్లను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక శాసన సభ్యులు జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. పాఠశాల స్థాయిలో ఆటలపై ఆసక్తి పెంచుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం, గౌరవ మర్యాదలతో పాటు భవిష్యత్‌లో ఉజ్వల అవకాశాలు ఉంటాయన్నారు. విద్యార్థులుగా క్రీడల్లో రాణించే వారు జీవితంలో కూడా ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. వినుకొండ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆధ్వర్యంలో 69వ అంతర్ జిల్లాస్థాయి బాలుర, బాలికల కబడ్డీ టోర్నమెంట్ క్రీడా సంబరాన్ని శనివారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాష్ట్ర రేపటితరాన్ని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్ విద్యావిధానంలో సమూల మార్పులు తీసుకుని వస్తున్నారు. వైకాపా హయాంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా భర్తీ చేయలేదని, కూటమి ప్రభుత్వం రాగానే మెగా డీఎస్సీ ద్వారా 16, 400 పోస్టుల నియామకాలు చేపట్టామని, పీఈటీల ఖాళీలన్నీ నింపడం జరిగిందన్నారు. ఒకవైపు టీచర్ పోస్టుల భర్తీ, మరోవైపు మౌలిక వసతుల పెంపు ద్వారా ప్రభుత్వ బడుల్లో చదువుకునే పేదపిల్లల్ని దేశం గర్వించేలా తీర్చిదిద్దాలనే మంత్రి లోకేష్ సంకల్పంగా పెట్టుకున్నారన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, క్రీడా సంఘాలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : శ్రీ మహాశాస్తా అయ్యప్ప సేవా సంస్థ ఆధ్వర్యంలో అయ్యప్ప భక్తులచే స్వామి వారి జన్మనక్షత్రం ఉత్తరా నక్షత్రం సందర్భంగా శనివారం అమ రావతి రోడ్ 14వ మైల్ సెంటర్‌లో అన్నప్రసాద వితరణ జరిగింది. ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని అన్నప్రసా దాన్ని స్వీకరించారు. దాతల సహాయ సహకారాలతో ఈ కార్యక్రమాన్ని ప్రతి నెలా దిగ్విజయంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు.

## పీఎం జన్ మన్ గృహ ప్రవేశం

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని తేరాల గ్రామంలో ఎస్టీ కాలనీలో పీఎం జన్ మన్ పథకం కింద గృహ నిర్మా ణాలు చేపట్టారు. దీనిలో భాగంగా ఈనెల 12వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా గృహ ప్రవేశాల పండుగ కార్యక్ర మం జరిగిందని మండల హౌసింగ్ ఏఈ రాణి తెలి పారు. గృహప్రవేశాల వారోత్సవాల్లో శనివారం తేరాల గ్రామంలో ఎస్టీ కాలనీలో ఒక గృహం మామిడి తోరణాలు కట్టి, రంగవల్లులు దిద్ది ప్రారంభోత్సవం గావించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సుగుణ, వీఆర్వో కోటేశ్వరరావు, లబ్ధిదారులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పక్కా గృహాల కోసం సర్వే

విశాలాంధ్ర-మాచవరం:మండలంలోని అన్ని గ్రామాలలో పక్క గృహాలు కావలసిన వారి కోసం సర్వే నిర్వహిం చడం జరుగుతుందని ఏఈ భగవాన్ నాయక్ అన్నారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లా డుతూ గృహాలు నిర్మించుకునేవారు నిర్మించుకునే చోటే జియోటాగింగ్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు అన్నిగ్రామాలలో గృహాల సర్వే జరుగుతుందని లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలియజేశారు.

## పోక్సో కేసులో నిందితుడికి సహకరించిన ఇద్దరు మహిళలు అరెస్ట్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : పోక్సో కేసులో నిందితుడికి సహకరించిన నిందితుడి అమ్మ, అమ్మమ్మని అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు సౌత్ డీఎస్పీ భానోదయ తెలిపారు. మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి, పెళ్లి చేసుకుని, ఆమెపై అత్యాచారానికి పాల్పడిన 20 సంవత్సరాలు వ్యక్తిని అరెస్ట్ చేసి, సమగ్ర దర్యాప్తు అనంతరం నిందితునికి సహకరించిన అతని అమ్మ, అమ్మమ్మను కూడా అరెస్ట్ చేసినట్లు చెప్పారు. డీఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంగళాయపాలెం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు, అదే గ్రామములోని స్కూల్లో 10వ తరగతి చదువుతున్న తమ మైనర్ బాలిక అక్టోబర్ 14వ తేదీ సాయంత్రం స్కూలు అయిపోయిన తర్వాత ఇంటికి రాలేదని, ఎంత వెదికినా ఆమె కనిపించలేదంటూ 15వ తేది పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మైనర్ బాలిక మిస్సింగ్ కేసు నమోదు చేసి, నల్లపాడు సీఐ వంశీధర్ దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. ఈ దర్యాప్తులో వెంగళాయపాలెం గ్రామంలోని సీసీ కెమెరాలన్నింటిని పరిశీలించి ఆ మైనర్ బాలికను ఇద్దరు వ్యక్తులు ఒక ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వెళ్లడం గమనించామ న్నారు. సమగ్ర దర్యాప్తు చేయగా నెల్లూరు జిల్లా విడవ లూరు మండలం, అన్నా రెడ్డిపాలెం గ్రామానికి చెందిన గంగపతి బన్నీ అనే అతను తన స్నేహితుని సహాయంతో మైనర్ బాలికను బలవంతంగా తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని, వెంగలయపాలెం గ్రామం నుంచి నెల్లూరు జిల్లాలోని తన సొంత గ్రామానికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మైనర్ బాలిక మిస్సింగ్ కేసును పోక్సో కేసుగా మార్చి ప్రధాన నిందితుడైన గంగపతి బన్నీని 20న అరెస్ట్ చేయడం జరిగిందని, ఈ కేసులో నిందితుడికి అతని అమ్మ, అమ్మమ్మలు కూడా సహకరించినట్లు తెలియడంతో నిందితుని అమ్మ, అమ్మమ్మను అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. నిందితుడి స్నేహితుడు పరారీలో ఉండగా అతని కోసం కూడా గాలింపు చేపట్టడం జరుగుతుందని చెప్పారు. పోక్సో చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం పోక్సో కేసులో నేరానికి పాల్పడిన నిందితుడికి ఏ శిక్ష వర్తిస్తుందో, అదే శిక్షఅతనికి సహకరించిన వారికి కూడా వర్తిస్తుందని స్పష్టం చేశారు.

## పవర్‌లిఫ్టింగ్‌లో విజ్ఞాన్స్ విద్యార్థినికి గోల్డ్ మెడల్

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన ఈటూరి లక్ష్మీ వినయశ్రీ జాతీయ స్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి విశేష ప్రతిభ చాటిందని వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా యూనివర్సిటీలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీలో సీఎస్ఈ-ఏఐఎం ఎల్ మొదటి సంవత్సరం చదువుతున్న లక్ష్మీ వినయశ్రీ, ఈ నెల 2 నుంచి 6 వరకు హిమాచల్‌ప్రదేశ్‌లో పవర్‌లిఫ్టింగ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఫెడరేషన్ కప్(మెన్ అండ్ ఉమెన్) క్లాసిక్ అండ్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్‌లో 84 కేజీల విభాగంలో అద్భుత ప్రతిభ కనబర్చిందని తెలిపారు. ఆఖరి రౌండ్‌లో ఆమె బెంచ్ ప్రెస్, స్క్వాడ్, డెడ్ లిఫ్ట్ అనే మూడు కేటగిరీల్లో కలిపి 287.5 కిలోల బరువును ఎత్తి బంగారు పతకాన్ని కైవసం చేసుకుందన్నారు. లక్ష్మీ వినయశ్రీ వచ్చే ఏడాది మే నెలలో చైనాలో జరగబోయే ఏసియన్ గేమ్స్‌కు నేరుగా అర్హత సాధించిందన్నారు. ఇది విజ్ఞాన్స్ యూనివర్సిటీకి గర్వకారణమని పేర్కొన్నారు. అలాగే క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడంలో భాగంగా, లక్ష్మీ వినయశ్రీ ప్రతిభను ముందుగానే గుర్తించి వర్సిటీ తరపున 75 శాతం ఫీజు మినహాయింపు ఇచ్చినట్టు తెలిపారు. క్రీడల ద్వారా యూనివర్సిటీ పేరు దేశవ్యాప్తంగా నిలబెట్టినందుకు ఆమెను ప్రశంసించారు. బంగారు పతకం సాధించిన ఈటూరి లక్ష్మీ వినయశ్రీ మాట్లాడుతూ ఏసియన్ గేమ్స్‌లో పతకం సాధించి దేశానికి గౌరవం తీసుకురావడమే నా తదుపరి లక్ష్యమని తెలిపింది. ఈటూరి లక్ష్మీ వినయశ్రీను యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగ భూషణ్, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, ఫిజికల్ డైరెక్టర్, కోచ్‌లు, విద్యార్థులు అభినందించారు.

## సూపర్‌స్టార్ కృష్ణ వర్ధంతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పద్మభూషణ్, డాక్టర్ సూపర్ స్టార్,నటశేఖర కృష్ణ తృతీయ వర్ధంతి సందర్భంగా కృష్ణ మహేష్ యువత హెల్పింగ్ పీపుల్స్ సొసైటీ ఇ.శ్రీనివాసరెడ్డి ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కళామందిర్ సెంటర్ వద్ద వృద్ధులకు, రిక్షా కార్మికులకు, యాచకులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు గర్రె.బాబురావు, ఎస్ కే.నాసర్ వలి, మాజీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్. అబ్దుల్లా, మాజీ అధ్యక్షులు స్టార్ సుభాని, మాజీ సెక్రెటరీ జొన్నలగడ్డ చంద్రబాబు,ఖాదర్ మస్తాన్ నస్రుద్దీన్, నాసర్ ఖాళీ, పీరుస, ఖాదర్ వలి, స్టార్ అబ్దుల్,ధరియావలి,ఆరిఫ్, ప్రభు, బీరువాల హుస్సేన్, చాన్ షా, టైలర్ అబ్దుల్లా, ముజీబ్, తదితర అభిమానులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర- అమరావతి: అమరావతి లోని శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం గ్రంథాలయ అభివృద్ధిపై విద్యార్థిని విద్యార్థులతో పాటు పుస్తక పఠనంపై అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ అంశాలపై వారు మాట్లాడుతూ ఆలోచన విజ్ఞానాన్ని దేశ భవిష్యత్తు అవగాహనపై ఆచరణ కలిగిన ఆలోచన విధానాన్ని పెంపొందించాలి అంటే పుస్తక పఠనం ఎంతగానో దోహదపడుతుందన్నారు. శాఖ గ్రంథాల య.ఇన్చార్జి ఎం వెంకాయమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో మేధస్సును పెంపొందించుకోవచ్చు

విశాలాంధ్ర-రెంటచింతల: పుస్తక పఠనంతో విద్యార్థులు మేధస్సును పెంపొందించుకోవచ్చని స్థానిక లూథరన్ బాలికల ఉన్నత పాఠశాల హెచ్ఎం సుగుణమ్మ అన్నారు. శనివారం శాఖ గ్రంథాలయం నందు ప్రారంభించిన 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు విద్య, కథలు, ఆధ్యాత్మిక, జనరల్ బుక్కు ఈ పుస్తక ప్రదర్శనలో ఏర్పాటు చేయడం వలన 30 మంది విద్యార్థులు పాల్గొని తమకు నచ్చిన పుస్తకాలను తీసుకుని ఆశక్తిగా చదువుకు న్నారు. హెచ్ఎం సుగుణమ్మ మాట్లాడుతూ విద్యార్థులే కాకుండా ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం చేయడం ద్వారా ప్రపంచంలో జరుగుతున్న విషయాలతో పాటు తమ జ్ఞానాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి రాయపాటి రాజకిశోర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి : ప్రత్తిపాటి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: పర్యావరణ పరిరక్షణ, ప్రజారోగ్యం నిమిత్తం ప్రజలు మొక్కలు నాటాలని, వాటిని తమ సొంత పిల్లల్ని పోషించినట్టుగా పెంచి పెద్ద వాటిని చేసి భావితరాలకు కాలుష్య రహిత రాష్ట్రాన్ని కానుకగా అందించా లని మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో పాల్గొన్న ఆయన పట్టణంలోని 22వ వార్డు గాంధీనగర్లోని చైతన్య స్కూల్లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన అనంతరం పచ్చదన పరిరక్షణపై వారితో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, పట్టణ సిఐ రమేష్, పాఠశాల డైరెక్టర్ గిరి, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కూటమి నాయకులు తదితరులున్నారు.


**SBI భారతీయ స్టేట్ బ్యాంక్**

తెనాలి మెయిన్ బ్రాంచి (00927), మోటుపల్లివారి వీధి, కొత్తపేట, తెనాలి, గుంటూరు జిల్లా-522201.

**స్వాధీనత ప్రకటన**

APPENDIX IV (రూలు-8(1) (స్థిరాస్తి కొరకు)

ఇందుమూలముగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (నెం.54 ఆఫ్ 2002) ప్రకారం భారతీయ స్టేట్ బ్యాంక్, తెనాలి మెయిన్ బ్రాంచి, తెనాలి, గుంటూరు జిల్లా యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క సెక్షన్ 13(2) 3వ నిబంధన క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ, సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపు నోటీసులో తెలిపిన ఋణము మొత్తము ది.11-08-2025 నాటికి **రూ.46,18,107/-** (అక్షరాల నలభైఆరులక్షల పద్దెనిమిదివేల నూటఏడు రూపాయలు మాత్రమే) మరియు ది.12-08-2025 నుండి చెల్లించవలసిన వడ్డీ, ఖర్చులతో సహా చెల్లించమని కోరుతూ ఋణగ్రహీత: శ్రీ లావు శ్రీనివాసరావు, తండ్రి: యల్ సుబ్బారావు, డోర్ నెం:4-66ఎ, గారపాడు, చింతలపల్లిపాడు గ్రామం, వట్టిచెరుకూరు మండలం-522017. హోమ్ లోన్ అకౌంట్ నెం:38979657723 వీరిని కోరుతూ ది:11-08-2025 న తేదీన డిమాండు నోటీసును మరియు ది:04-09-2025న పత్రికా ప్రకటన జారీచేయడమైనది.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో ఋణగ్రహీత విఫలమైనందున సదరు రూల్ "8"తో చదువుకొనవలసిన సదరు చట్టం ద్వారా సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 ప్రకారం ఈ దిగువ సంతకందారు ఈ రోజున సింబాలిక్ స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతకు/తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపుచున్నది.

ఈ స్థిరాస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన పక్షంలో అవి భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క ఛార్జీకి మొత్తం బకాయి ది.11-08-2025 నాటికి **రూ.46,18,107/-** మరియు తదుపరి వడ్డీ + ఖర్చులు మొదలగువాటికి లోబడి ఉంటాయని ఋణగ్రహీతకు / తనఖాదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియపరచటమైనది.

ఋణగ్రహీతకు/తనఖాదారుకు సదరు చట్టంలో సబ్ సెక్షన్(8) ఆఫ్ సెక్షన్ 13 ప్రకారం తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టి సారించవలసి ఉన్నది.

**స్థిరాస్తి వివరము**

గుంటూరు జిల్లా, కొరిటెపాడు, డి.నెం. 9/1, డోర్ నెం.4-19-96/1/1ఎ, ఓం సాయి సన్నిధి అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.1ఎ, మొదటి అంతస్తు, ప్లింత్, కామన్ & కారు పార్కింగ్ ఏరియా 1100 చ॥అ॥లతో పాటు మొత్తం విస్తీర్ణం 398 చ॥గ॥లలోని అవిభాజ్య మరియు అనిర్దిష్టపు భాగం 39.08 చ॥గ॥లు కలిగిన ఆర్‌సిసి భవనం శ్రీ లావు శ్రీనివాసరావు, తండ్రి: యల్ సుబ్బారావు గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం. 5249/2019, తేది: 09-12-2019, కొరిటెపాడు జెయస్ఆర్వో, గుంటూరు జిల్లా. **అపార్ట్‌మెంట్ హద్దులు:** తూర్పు: కుమార్ యొక్క ఆస్తి, దక్షిణం: 38 అ॥ల వెడల్పు రోడ్, పడమర: మాదల రంగారావు యొక్క ఆస్తి, ఉత్తరం: వంగల సాంబిరెడ్డి యొక్క ఆస్తి. **ఫ్లాట్ హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై, ఉత్తరం: ఓపెన్ టు స్కై.

తేది : 10-11-2025 అధీకృత అధికారి
ప్రదేశం: తెనాలి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

విశాలాంధ్ర ఆదివారం 16 । నవంబరు । 2025

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు : జేసీ

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పుస్తక ప్రదర్శన కార్యక్రమంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ పాల్గొని ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా గ్రంథాలయానికి రావాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదవడం వలన విజ్ఞానవంతులుగా మారగలమని చెప్పారు. ప్రతి ఒక్కరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని గ్రంథాలయాలుకు వచ్చి, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, విలువలుగల భావి భారత పౌరులుగా ఎదగాలని ఉద్బోధించారు. గ్రంథాలయాలు, పుస్తక పఠనం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి చేపట్టిన వినూత్న సేవలు గురించి వివరించారు. తదుపరి జూనియర్స్ విభాగాల వారికి స్వర్ణాంధ్ర స్వచ్ఛంద అనే అంశంపైన , సీనియర్స్ విభాగంలో గ్రంథాలయ ఉద్యమకారులు గ్రంధాల ఏర్పాటు అనే అంశంపై, డాక్టర్ ఉప్పల శ్రీనివాస్ ప్రసాద్ నిర్వహణలో వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కందుల ఝాన్సీ లక్ష్మి, విశ్రాంత ఉద్యోగి ఎం.ఎస్ సుభాని, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

**విశాలాంధ్ర-తాడేపల్లి :** విద్యా ర్థులు ఇప్పటి నుంచే నాయ కత్వ లక్షణాలు అలవర్చుకోవా లని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ విద్యా అన్నారు. శని వారం తాడేపల్లి బ్రహ్మానంద పురంలోని కేసీ వర్క్స్ ఎంప్లాయిస్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా సిస్టర్ విద్యా మాట్లాడుతూ పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవం జరుపుకోవటం జరుగుతుం దన్నారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేలా పాఠశాలలు ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మహిళా పోలీస్ లావణ్య మాట్లాడుతూ బాలల దినోత్సవం అంటే కేవలం వేడుక మాత్రమే కాదు, పిల్లల ఆలోచనలకు, ప్రతిభకు, భవిష్యత్తుకి పునాదులు వేయాలని అన్నారు. గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ నిర్వహించిన ఆటల పోటీలలో విజేతలకు బహుమతులను అందచేశారు. గుడ్ షెఫర్డ్ సిబ్బంది, కోఆర్డినేటర్ కె.అనూష, పి.అనిల్ కుమార్, అత్తోట పోతురాజు, ఎన్.నాగమణి, సచివాలయం ఎడ్యుకేషనల్ సెక్రటరీ శ్యామల పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వ్యాసరచన పోటీలు

**విశాలాంధ్ర-ఫిరంగిపురం :** విద్యార్థులకు పుస్తక ప్రదర్శన, వ్యాస రచన, మనము-మన ఆరోగ్యం అంశాలపై ఫిరం గిపురం శాఖ గ్రంథాలయంలో శనివారం పోటీలు నిర్వహి ంచారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు గ్రంథాలయ అధికారి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభను సాధించాలని ఫ్రాన్సిస్ మాస్టర్, అనిల్ మాస్టారు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది పెరికల జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి కుర్చీలు వితరణ

**విశాలాంధ్ర-దుగ్గి:** స్థానిక శాఖా గ్రంథాలయానికి వారోత్సవాల సందర్భంగా పాఠకుల సౌకర్యార్థం కుర్చీలు వితరణ చేసినట్లు గ్రంథాలయ అధికారి. పి.వేణుగోపి తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రెసిడెంట్ గూడా శ్రీనివాసరావు 15 కుర్చీలు, వైస్ ప్రెసిడెంట్ యేచూరి రమేష్ బాబు 10 కుర్చీలు బహుకరించారు.

# జిల్లా సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయండి

**– సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్**

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** సీపీఐ గుంటూరు జిల్లా జనరల్ బాడీ సమావేశం ఈ నెల 17న కొత్తపేటలోని మల్లయ్యలింగం భవన్‌లో జరుగుతు ందని, ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని సీపీఐ నగర కార్యదర్శి ఆకిటి అరుణ్‌కుమార్ పిలుపునిచ్చారు. సీపీఐ గుంటూరు నగర సమితి ఆధ్వర్యంలో నగరంలోని అన్ని డివిజన్‌లలో శాఖ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సీపీఐ గుంటూరు నగర కమిటీ సభ్యులు చల్లా మరియ దాసు అధ్యక్షతన 57వ డివిజన్ గడ్డిపాడు శాఖ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా ఆకిటి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ ఈ నెల 17న జరిగే జిల్లా జనరల్ బాడీ సమావేశానికి ఇటీవల నూతనంగా ఎన్నికైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జల ఈశ్వరయ్య ముఖ్య అతిధిగా హాజరుకానున్నారని పేర్కొన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరి ంచే విధంగా సీపీఐ పోరాటాలు ఉండాలన్నారు. జిల్లా సహాయ కార్యదర్శి మేడా హనుమంతరావు మాట్లాడుతూ ప్రైవేటీకరణ చేయడమే లక్ష్యంగా ప్రధాని మోదీ పని చేస్తున్నారని విమర్శించారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కళ్ళుండి చూడలేని..నోరుండి మాట్లాడలేని పరిస్థి తుల్లో ఉన్నారని ఎద్దేవా చేశారు. రాబోయే ఈ ప్రజాక్షేత్రంలో చేసిన తప్పులకు ముద్దాయిలుగా నిలబడాల్సిన పరిస్థితులు రానున్నాయని హెచ్చరించారు. నగర కమిటీ సభ్యులు నూతలపాటి చిన్న, జంగాల చైతన్యలు కూడా మాట్లాడారు. ప్రజా నాట్యమండలి కార్యదర్శి పున్నయ్య విప్లవ గేయాలు ఆలపించి వారిలో చైతన్యం నింపారు.

## నిందితులను అరెస్టు చేయాలి

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** పరకామణి అవినీతి కేసులో ఫిర్యాదు చేసిన జీఆర్‌పిఎఫ్ సీఐ సతీష్ కుమార్ హత్య కేసులో ముద్దాయిలు ఎంతటి వారైనప్పటికీ వెంటనే అరెస్టు చేయాలని కేసును సిబిసిఐడికి అప్పగించాలని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక బీసీ కార్యాలయంలో జరిగిన సమావేశం జరిగింది. రజకజన సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ సతీష్ తలపై గట్టిగా బాదినట్లు ఉన్న గాయాలను పరిగణలో తీసుకొని అన్ని కోణాలలో దర్యాప్తు జరపాలని అన్నారు. బడుగు బల హీన వర్గాలు చెందిన సతీష్ కుమార్ హత్య కుట్రపూరితమైనదని నిజాలను నిగ్గు తేల్చాలని ఇలాంటి హత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. బీసీ సంఘాల నాయకులు ఎం.రాఘవులు, వట్టికూటి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## చలనచిత్ర చరిత్రను తిరగరాసిన సూపర్ స్టార్ కృష్ణ

**విశాలాంధ్ర -దుగ్గిరాల :** తెలుగు చలనచిత్ర చరిత్రను దివంగత హీరో, సూపర్ స్టార్ కృష్ణ తిరగరాసారని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని అన్నారు, మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజానగర్ జెండాచెట్టు సెంటర్ వద్ద శనివారం కృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం షేక్ సుభాని మాట్లాడుతూ తెలుగు చలనచిత్ర రంగంలో సువర్ణాధ్యాయం కృష్ణతోనే సాధ్యమైందన్నారు. సినీరంగంలో అన్ని విభాగాలకూ ఉపాధి కల్పించే దిశగా ఆయన ఏడాదికి 10 నుంచి 18 సినిమాల్లో నటించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. తెలుగు చలనచిత్ర రంగానికి సినిమా స్కోప్, 70 ఎంఎం, డాల్బి సౌండ్ సిస్టంవంటి సాంకేతికతలను అందించిన ఘనత ఆయనదేనన్నారు. తెలుగు తెరపై జేమ్స్ బాండ్, కౌబాయ్ పాత్రలను తీసుకువచ్చింది కూడా కృష్ణనే అన్నారు. పద్మాలయ స్టూడియో నిర్మించి సినీ రంగంలో ఎంతోమందికి ఉపాధి కల్పించారన్నారు. మంచి తనానికి, సాహ సానికి మారు పేరుగా నిలిచి 350పైగా సినిమాల్లో నటించడమే కాకుండా, ప్రజానాయ కుడిగా పార్లమెంట్ సభ్యులుగా కూడా ప్రజలకు సేవలందించారన్నారు. ప్రభుత్వాల పరంగా కృష్ణ సేవలను గుర్తించి ఎన్నో ఆవార్డులు రావాల్సింది వాటికోసం ప్రభుత్వాల వద్ద ఏ ప్రయత్నాలు ఆయన చేయలేదన్నారు. అవార్డుల కన్న ప్రజల రివార్డులే మిన్న అని భావించే వారన్నారు. మహబూబ్ సుభాని, షేక్ బాజీ, అబ్దుల్ కరీమ్, బులుసు పాటి యేల్లేశ్వరావు, కుర్ర రంగారావు , వి. నరసింహరావు తుది తరులు పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యాన్ని సాధించినప్పుడే ఆత్మ సంతృప్తి

**– భాష్యం బ్లూమ్స్ స్పోర్ట్స్ మీట్‌లో వక్తలు**

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** జీవితంలో ఉన్నతంగా ఏదయినా సాధించినప్పుడే ఆత్మసంతృప్తి కలుగుతుందని డిపార్ట్మెంట్ అఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్, ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిప్యూటీ కలెక్టర్ గడ్డిపాటి అనిల్ కుమార్ అన్నారు. శనివారం రింగ్ రోడ్డులోని భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్‌లో రెండో రోజు జరిగిన స్పోర్ట్స్ మీట్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనిల్ కుమార్ మాట్లాడుతూ విజయం ద్వారా కలిగేది కేవలం ఆనందం మాత్రమే కాదని అత్యున్నత సంతృప్తి కలుగుతుందన్నారు. విజయం ఎంతో మందికి ప్రేరణను, స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఆత్మనూన్యత భావాన్ని విడనాడి ఉన్నత లక్ష్యం కోసం కృషి చేయాలన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ ధైర్యాన్ని పెంపొందించుకుంటూ ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. మరో అతిథి డాక్టర్ గొట్టిపాటి బిందు నర్మద మాట్లాడుతూ ఏ పని చేసినా, ఏ వృత్తిలో ఉన్నా ఆనందమే అంతిమ లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వివిధ రకాల క్రీడా పోటీలు ఆద్యంతం వీక్షలకులను అలరించాయి. క్రీడల్లో గెలుపొందిన విజేతలకు బహుమతు లను అందజేశారు. కార్యక్రమంలో భాష్యం బ్లూమ్స్ జెడ్ఈఓ వరలక్ష్మి, భాష్యం బ్లూమ్స్ సెకండరీ క్యాంపస్ ప్రిన్సిపాల్ గిరిజారాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వైసీపీ అభివృద్ధికి కృషి చేస్తా : ప్రకాష్‌బాబు

**విశాలాంధ్ర-పెదకాకాని :** మండల పరిధిలోని నంబూరు గ్రామానికి చెందిన గ్రద్దల ప్రకాష్ బాబు శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్టీ కోసం అనేక సంవత్సరాలుగా కష్టపడుతున్న సందర్భంగా స్థానిక వైసీపీ నాయకులు సతీష్ రెడ్డి, పొన్నూరు నియోజకవర్గ ఇన్చార్జ్ అంబటి మురళి ఆదేశాల మేరకు గుంటూరు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించారు. తను నాగార్జున యూనివర్సిటీలో సివిల్ వర్క్ కాంట్రాక్టర్‌గా పని చేస్తానని, పార్టీకి చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకుని నాకు ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.


**BAPATLA ENGINEERING COLLEGE**
BAPATLA-522102, BAPATLA DISTRICT, A.P. PH: 9440730035

**NOTIFICATION FOR SPOT and CATEGORY 'B' ADMISSIONS IN M.Tech COURSES FOR THE ACADEMIC YEAR 2025-2026**

Post graduation **M.Tech courses Spot Admissions** will be held on **18.11.2025 at 10.30 A.M.** as per the details given below

| College Name | Available Branch codes in M.Tech |
| --- | --- |
| Bapatla Engineering College | NUCADM, NUCMSP, NUCSEG, NUPWSS and NUSTRC |

Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener, PGECET-2025. The seats of the not reported candidates will also be considered for spot admissions, if they do not report to the Principal.

Applications are invited from the candidates for admission into **1st year M.Tech** courses under category 'B'.

| Branch | Approved Intake | Category 'B' seats |
| --- | --- | --- |
| STRUCTURAL ENGINEERING | 6 | 1 |
| COMPUTER SCIENCE AND ENGINEERING | 6 | 1 |
| COMMUNICATION ENGINEERING AND SIGNAL PROCESSING | 6 | 1 |
| POWER SYSTEMS | 6 | 1 |
| CAD CAM ENGINEERING | 6 | 1 |

Registration fee is Rs.1,000/- cash or Demand Draft in favor of Principal, Bapatla Engineering College, Bapatla. Applications can be obtained from college office or download from college website **www.becbapatla.ac.in.** Last date for submission of filled applications is **18.11.2025 by 4.00P.M.**

**PGCET-2025 SPOT ADMISSIONS**

Post graduation **M.Sc course (Organic Chemistry)** seats available for spot admission. Eligible candidates who have not taken admission so far in any institution can approach the Principal with all original certificates and prescribed fee. The spot admissions will be made as per the guidelines of the Convener.

BAPATLA, Date : 14-11-2025 S/d. SECRETARY, BAPATLA EDUCATION SOCIETY



**విలేకరులు కావలెను**

విశాలాంధ్ర దినపత్రికకు కృష్ణాజిల్లాలో దిగువ పేర్కొన్న మండలాల్లో పనిచేయుటకు విలేకరులు కావలెను

ఇంటర్మీడియట్ చదివి తెలుగు భాషా పరిజ్ఞానం కలిగి సామాజిక, రాజకీయ అంశాలపై అవగాహన ఉన్న అభ్యర్థులు అర్హులు

పనిచేయవలసిన కృష్ణాజిల్లా మండలాలు :
నాగాయలంక, పామర్రు, ఉంగుటూరు, గూడూరు, గుడ్లవల్లేరు, పెడన రూరల్,

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్స్ : 8074662146, 9490338489

గమనిక : ఆయా ప్రదేశాలల్లో స్థానికులై ఉండాలి

**విశాలాంధ్ర జిల్లా కార్యాలయం**
ఈడేపల్లి, ఆంజనేయస్వామి గుడి ఎదుట, మచిలీపట్నం

## జర్నలిస్టులకు వైద్య సేవలు అందించటంలో ఐఎంఏ ఆదర్శంగా నిలవాలి

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో ఐఎంఏ గుంటూరు శాఖ ఆదర్శంగా నిలవాలని సీనియర్ జర్నలిస్టు నిమ్మరాజు చలపతిరావు కోరారు. స్వాతంత్రానికి ముందు 1928లో స్థాపితమైన ఇండియన్ మెడకల్ అసోసియేషన్ ఐఎంఏ ఏపీ శాఖకు అనుబంధంగా 150కి పైగా ఆసుపత్రులు, 1600 మందికి పైగా వైద్యులతో నిరంతరాయంగా ప్రజలకు వైద్య, ఆరోగ్య చైతన్యం అందించడంలో గుంటూరు శాఖ ముందుందని ఆయన కొనియాడారు. నిరంతరం ప్రజల సమస్యలు, హక్కుల కోసం నిలిచే జర్నలిస్టులకు వైద్య సేవలు అందించడంలో కూడా ఆదర్శంగా నిలవాలని కోరారు. ఇటీవల ఐఎంఏ గుంటూరు శాఖ అధ్యక్షునిగా ఎన్నికైన డాక్టర్ సేవకుమార్‌ను నిమ్మరాజు చలపతిరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. 1987లో వైద్య కళాశాలలో చేరినప్పటి నుంచి డాక్టర్ సేవకుమార్‌తో తనకు గల సాన్నిహిత్యాన్ని ఆయన గుర్తు చేసుకున్నారు. పత్రికల్లో వ్యాసాలు తదితర పద్ధతుల్లో ప్రజారోగ్యంపై అవిరళ కృషి చేస్తున్న సేవా కుమార్ 1996లో సామాన్య ప్రజల కోసం సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ (ఎస్‌హెచ్ఓ)ను స్థాపించి తద్వారా విశేష సేవలంది స్తున్నారని కొనియాడారు.

## భారత ముస్లింలు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

**విశాలాంధ్ర-గుంటూరు వైద్యం :** పాకిస్థాన్ తీవ్రవాద చర్యలు శాంతియుతమైన భారత ముస్లింలకు తలవంపులు తీసుకొస్తుందని, ఈ నేపథ్యంలో భారత ముస్లింలు మేల్కొని ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని రాష్ట్ర టీడీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్.లాల్ వజీర్ పిలుపునిచ్చారు. పాకిస్థాన్ తీవ్రవాదాన్ని ముస్లిం మైనార్టీలు ఐక్యంగా ఖండించాలని కోరారు. పాకిస్థాన్ ఉగ్రవాద చర్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. ఇస్లాం ఉగ్రవాదాన్ని ప్రోత్సహించదు.. ఉగ్రవాదానికి ఎప్పుడూ వ్యతిరేకమేనన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ రాజధాని ఢిల్లీ ఎర్రకోట సమీపంలో జరిగిన కారు బాంబ్ పేలుడు తీవ్రవాద చరిత్రలో భారీ కుట్రని ఆగ్రహం వ్యక్తంచేశారు. టెక్నాలజీని వినాశనానికి ఉపయోగిస్తున్న వారిపై..డాక్టర్స్ ముసుగులో తీవ్రవాదానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గౌరవ వేతనాల బకాయిలను ఒకేసారి విడుదల చేయడం మైనారిటీల సంక్షేమం పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు. సమావేశంలో బాజీ మాస్టర్, షేక్ సుభాని, ఉప్పల శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ అవగాహన ర్యాలీతో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

**విశాలాంధ్ర-మంగళగిరి :** వి.జె. డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఏడు దినాల ప్రత్యేక శిబిరానికి శనివారం మంగళగిరి నగర పరిధిలోని వి.జె. కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి, కరస్పాండెంట్ ప్రెగడ రాజశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, నాయకత్వ నైపుణ్యాల పెంపొందింపులో ఎన్ఎస్ఎస్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. ప్రత్యేక శిబిరం ద్వారా గ్రామాభివృద్ధికి తోడ్పడే ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టాలని వాలంటీర్లకు పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి శిఖ శంకర్ ప్రత్యేక శిబిరం వారాంత కార్యాచరణ ప్రణాళికను వివరించారు. వాలంటీర్లు సమిష్టిగా పని చేసి శిబిరాన్ని విజయవంతం చేయాలని సూచించారు. శిబిరం తొలి రోజు భాగంగా హెల్మెట్ వినియోగంపై అవగాహనా ర్యాలీకి ప్రెగడ రాజశేఖర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీలో పాల్గొన్న వాలంటీర్లు హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి హెల్మెట్ ధారణ అవసరాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాదెళ్ల శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపాల్ గంజి లక్ష్మీ, యూనిట్-2 ప్రోగ్రామ్ అధికారి గోచిపాత సురేష్‌బాబు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గ్రంథాలయ వారోత్సవాలు

**విశాలాంధ్ర- తెనాలి :** నెహ్రూరోడ్డులోని శాఖ గ్రంథాలయం 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం 2వ రోజు కొనసాగాయి. ముఖ్య అతిథిగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ ఎ.యస్.ఎన్. కాలేజ్ ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ పాల్గొని పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా మారుటకు అతిముఖ్యమైన అంశం గ్రంథ పఠనం అన్నారు. పుస్తక పఠనం చేయడం వలన విద్యార్థులు ప్రపంచ జ్ఞానమును పొందుతారని, విద్యార్థులందరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ యస్.లావణ్య సుధ, గ్రంథాలయ సిబ్బంది కె.పూర్ణచంద్రరావు, కె.పద్మావతి, వివిధ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో టాటా. ఈవీ మెగా చార్జింగ్ స్టేషన్లు ప్రారంభం

**విశాలాంధ్ర-గుంటూరు:** ప్రముఖ ఫోర్ వీలర్ ఈవీ తయారీదారు అయిన టాటా.ఈవీ, వోల్‌ట్రాన్ సంస్థ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 కొత్త టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లను ప్రారంభించింది. ఈ సందర్భంగా టాటా ప్రయాణీకుల విద్యుత్ వాహన సంస్థ మరియు టాటా మోటార్స్ ప్రయాణీ కుల వాహనాల విభాగం యొక్క చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ బాలజీ రాజన్ మాట్లాడుతూ ఈవీ వినియో గదారులకు అపూర్వమైన సౌకర్యం, విశ్వసనీయత మరియు సవా హామీని అందించేలా రూపొందించ బడ్డాయన్నారు. టాటా.ఈవీ మెగాచార్జర్‌ల నెట్‌వర్క్ ను దేశవ్యాప్తంగా 70కి పైగా క్రియాశీలక ప్రాంతాలకు పెంచుతుందని, ఈ కార్య క్రమం ద్వారా, టాటా.ఈవీ, ఛార్జింగ్ పాయింట్ నిర్వహణ సంస్థలతో (సిపి వోలు) చురుకుగా భాగస్వామ్యం కుదు ర్చుకుని, ప్రధాన అంతర్రాష్ట్ర మార్గాలు మరియు పట్టణ జనసమ్మర్థ ప్రాంతా లలో అతివేగ ఛార్జింగ్ దారులను (కారిడార్లను) ఏర్పాటు చేస్తోందన్నారు. కంపెనీ యొక్క దీర్ఘకాలిక లక్ష్యం, 2027 నాటికి 4,00,000 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్‌లను వాటిలో 500 టాటా.ఈవీ మెగాచార్జర్ స్టేషన్లు ఉంటాయన్నారు. “వోల్‌ట్రాన్ భాగస్వామ్యంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా 14 టాటా. ఈవీ మెగాచార్జర్ స్టేషన్‌లను శిక్షణ పొందిన ఉద్యోగులతో ఇరవైనాలుగు గంటలూ పనిచేసే మొట్టమొదటి ఈవీ ఛార్జింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ అతివేగ ఛార్జింగ్ కూడళ్లు ప్రధాన నగరాలను అనుసంధానం చేస్తూ, ఈ రాష్ట్రాల్లోని ముఖ్య ప్రాంతాలలో నిరాటంక ఈవీ ప్రయాణాన్ని సాధ్యం చేస్తాయన్నారు. దేశవ్యాప్తంగా 70కి పైగా టాటా. ఈవీ మెగాచార్జర్‌లు ఉన్నాయన్నారు. వోల్‌ట్రాన్ ప్రతినిధి రాజా శేఖర్ ఉప్పుటూరి మాట్లాడుతూ, “ఆంధ్రప్రదేశ్ & తెలంగాణలోని అన్ని ప్రధాన రహదారుల వెంబడి మా ఉమ్మడి బ్రాండ్‌తో కూడిన టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగాచార్జర్ స్టేషన్‌లను ప్రారంభించడానికి టాటా. ఈవీతో భాగస్వామ్యం అయ్యామని చెప్పారు. విజయవాడ చెన్నై జాతీయ రహదారి (ఎన్ హెచ్16) లో విజయవాడ, గుంటూరు, ఒంగోల్, నెల్లూరు మరియు చెన్నై మధ్య ప్రయాణించే ఈవీ యజమానులు క్రింది టాటా. ఈవీ మెగా చార్జర్లలో తమ వాహనాలను చార్జ్ చేసుకొని విశ్రాంతి తీసుకోవచ్చు అన్నారు. టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, కాజా, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, ఒంగోలు, టాటా.ఈవీ వోల్‌ట్రాన్ మెగా చార్జర్, నెల్లూరు నందు ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాజధానుల మధ్య 450 కి.మీ. ప్రధాన రూట్‌లో టాటా.ఈవీమెగా చార్జర్లు సుమారు 100 కి.మీ. అంతరాల్లో ఏర్పాటు చేయబడ్డాయన్నారు. ప్రతి స్టేషన్‌లో అధిక విశ్వసనీయత గల చార్జింగ్ కనెక్టర్లు, పరిశుభ్రమైన శౌచాలయాలు మరియు కేఫేటేరియాలు ఉన్నాయని చెప్పారు.

## కేహెచ్ఐటీ, సీఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీతో అవగాహన ఒప్పందం

**విశాలాంధ్ర-గుంటూరు సిటీ:** విశాఖపట్నం వేదికగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సిఐఐ-భాగస్వామ్య సదస్సు-2025 నందు గుంటూరు శివారులో నెలకొన్న కళ్లం హరనాధరెడ్డి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ భారత పరిశ్రమల సమాఖ్య ( సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) తో అవగాహన ఒప్పందం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల డైరెక్టర్ డా.మొవ్వ ఉమాశంకర రెడ్డి శనివారం తెలిపారు. ఈ ఎంఓయూలో లో భాగంగా సిఐఐ-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ వారు సెంటర్ ఫర్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ విభాగంలో కళ్లం ఇంజనీరింగ్ కళాశాలకు ప్రత్యేక గుర్తింపు కల్పించడం ద్వారా సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కు డిజిటల్ ట్రాన్సర్మేషన్ ఫెసిలిటేషన్ సెంటర్ గా సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల కు సంబంధించిన డిజిటల్ కార్యకలాపాలు అయిన క్లౌడ్ టెక్నాలజీ, డిజిటల్ బ్యాంకింగ్ మరియు వర్క్ ఫ్లో విభాగాలలో సహాయ సహకారిగా కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానంను అందించడం చేస్తారని కళాశాల చైర్మన్ కళ్లం మోహనరెడ్డి తెలిపారు. కళ్లం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ ఒప్పందం ద్వారా ప్రముఖ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలలో వేతన రూపంలో ఇంటర్న్షిప్ అవకాశాలు పొందడమే కాకుండా ఇంజనీరింగ్ విద్యా భ్యాసం పూర్తి చేసిన తదుపరి ఉద్యోగాలు కూడా పొందుతారని కళాశాల డీన్-ఉపాధికల్పన విభాగం అధికారి డాక్టర్ పిఎల్ మాధవ రావు తెలిపారు. ఈ ఒప్పంద పత్రాన్ని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి శ్రీనివాస్ కొండపల్లి చేతులు మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కళాశాల ఎం.ఎస్.ఎం.ఈ విభాగం సమన్వయ కర్త డాక్టర్ సతీష్, ఇంజనీరింగ్ విభాగ అధిపతులు, అధ్యాపకులు మరియు, విద్యార్థిని విద్యార్థులు తమ సంతోషంను వ్యక్తం చేశారు.

## రోడ్డు భద్రతాపై అవగాహన ఉండాలి

**విశాలాంధ్ర- అమరావతి:** విద్యార్థులు రోడ్డు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రతా విషయాలపై అవగాహన కలిగి ఉండాలని అమరావతి ఎస్సై రాజశేఖర్ చెప్పారు. విద్యార్థినీ విద్యార్థులకు శనివారం మండల కేంద్రమైన అమరావతిలో ని శ్రీ రామకృష్ణ హిందూ హైస్కూల్ ఆవరణలో విద్యార్థినీ విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఆరు బయట వివిధ ప్రాంతాలలో ర్యాగింగ్, మత్తు పదార్థాలతో పాటు, అసభ్యకరమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దోహదపడే ఎంతటి వారినైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంచి విద్యతోపాటు మంచి సమాజాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాల్సి నా అవసరం ఎంతైనా ఉందని అన్నారు.

## అర్హులైన వారు స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలి

**విశాలాంధ్ర-పొన్నూరు :** కుటుంబ రేషన్ కార్డు స్థానంలో ప్రభుత్వం నూతనంగా స్మార్ట్ రైస్ కార్డులను ముద్రించి పంపిణీ చేయడం జరిగిందని పొన్నూరు తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ శనివారం కార్యాలయంలో మీడియాకు తెలిపారు. ఈ స్మార్ట్ కార్డుల పంపిణీ సెప్టెంబరు 1వ తేదీ నుంచి సచివాలయాలు, రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా కొంతమంది కార్డుదారులు స్మార్ట్ కార్డులను తీసుకోలేదని చెప్పారు. ఇప్పటివరకు స్మార్ట్ కార్డులు పొందని వారు ఈ నెలాఖరులోగా సంబంధిత సచివాలయంలోని వీఆర్వోలను సంప్రదించి స్మార్ట్ కార్డులను పొందాలని సూచించారు. పొన్నూరు నియోజకవర్గంలో చేబ్రోలు మండలంలో 22,354 కార్డులకు గాను 21,457 మంది కార్డులు తీసుకోవడం జరిగింది. పెదకాకాని మండలంలో 23, 623,677 మందికి గాను 2 మందికి గాను 21,867 మంది కార్డులు తీసుకు న్నట్లు చెప్పారు. మిగిలిన 1810 మంది కూడా నెలాఖరులోపు తీసుకోవాలని సూచించారు. పొన్నూరు మండలంలో 34,637 మందికి గాను 32,415 మంది కార్డులు తీసుకున్నట్లు తెలిపారు. మిగిలిన 2,222 మంది వారి కార్డు లను ఈ నెలాఖరులోపు పొందాలని సూచించారు. కార్డులు తీసుకోనటువంటి వారు ఈ నెలాఖరులోపు పొందని పక్షంలో ప్రభుత్వం వారు తీసుకునే నిర్ణయా లకు బాధ్యులవుతారని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ హెచ్చరించారు.

## షుగర్ వ్యాధిపై ఎన్ ఎస్ ఎస్ విద్యార్థుల సర్వే

**విశాలాంధ్ర- పెదకూరపాడు:** మండల పరిధిలోని పెదకూరపాడు కాకతీయ విద్యా సంస్థల ఆధ్వర్యంలో లగడపాడు కన్నెగండ్ల గ్రామాల్లో షుగర్ వ్యాది, హైపర్ టెన్షన్‌లకు సంబంధించిన సర్వే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాల అమలు తీరు ను పర్యవేక్షించడానికి నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ వి.దివ్య తేజోమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. విద్యార్థినీ విద్యార్థులచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించి ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్ పౌరులుగా విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణతో కూడిన సామాజిక బాధ్యతను కూడా గుర్తుంచుకోవాలని అందుకే దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాలల్లో జాతీయ విద్యార్థి సేవా విభాగాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాకతీయ విద్యాసంస్థలు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దీవి లలిత బాబు ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇ అశోక్ బాబు, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ షేక్ కరీం, కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. రేపు లగడపాడు కన్నెగండ్ల గ్రామాల్లో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇరు గ్రామాల ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## జ్ఞాన సముపార్జనకు పుస్తక పఠనం దోహదం

**విశాలాంధ్ర-తుళ్లూరు :** పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటు విషయ పరిజ్ఞానం, భాషా పటిమ, సృజనాత్మకత పెంపొందించుకోవచ్చని గ్రంథాలయాధికారి పి.భాగ్యలత అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని శనివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం వై.నాగమణి, ఎస్‌జిటి టి.కల్యాణి, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు డి.శుభాకర్ పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థుల చేత పుస్తక పఠనం చేయించారు. గ్రంథాలయాల విశిష్టత గురించి వివరించారు.